


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 25 జూన్ 2025 పేజీలు 11


# కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):అసంపూర్తిగా కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులు త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనర్ చార్మినార్ జోన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో స్విమ్మింగ్ పూల్ కు వాటర్ కనెక్షన్ కొరకు జలమండలి అధికారులకు కమీషనర్ ఫోన్ చేశారు. వాటర్ కనెక్షన్, షటిల్ బ్యాడ్మింటన్ ఆట స్థలం పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పనులు పూర్తి చేసిన వెంటనే స్పోర్ట్స్ సెక్షన్ కు హ్యాండ్ ఓవర్ చేయాలని అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ వెంకన్న, ఏ.సి స్పోర్ట్స్ యాదగిరి రావు, జోనల్ ఎస్.సి మహేశ్వర్ రెడ్డి, సి.ఈ రత్నాకర్, ప్రాజెక్ట్ ఈ ఈ కె.ఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు

# చరిత్రలో నిలిచిపోవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ ప్రజలకు ఎవరూ సాటి రారు
- బోనం ఎత్తుకున్న వారి రద్దీ లేనప్పుడే వీఐపీలు దర్శనం చేసుకోవాలి
- రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకూడదు




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికి తీసి పోరని, చరిత్రలో నిలిచి పోయే విధంగా ఉజ్జయినీ మహాకాళి బోనాల జాతర జరుపుకుందామని హైదరాబాద్ ఇన్ ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జులై 13న సికింద్రాబాద్లో జరుగనున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఆషాఢ బోనాల జాతర ఉత్సవాలు పై హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో వివిధ విభాగాల అధికారులతో మంగళవారం ఆలయ ఆవరణలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, రాంగోపాల్ పేట్ కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కోట నీలిమ వివిధ విభాగాల అధికారులు,

మిగతా 2లో






# ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తున్న ముఠా అరెస్ట్

### నలుగురు ఇన్‌ఫ్లూయన్సర్ల అరెస్ట్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆన్లైన్లో బెట్టింగ్ యాప్ల ప్రమోట్ చేస్తున్న నలుగురు ఇన్ఫ్లూయెన్సర్లను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. బెట్టింగ్ యాప్ల ప్రమోట్ చేస్తూ, కమీషన్ ఆర్జిస్తున్న వీరిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ సాయిశ్రీ పూర్తి వివరాలు వెల్లడించారు. ఆన్లైన్ బెట్టింగ్ను ప్రోత్సహిస్తున్న ముఠాను అరెస్టు చేశామని డీసీపీ సాయిశ్రీ తెలిపారు. టెలీగ్రామ్, ఇన్స్టాగ్రామ్లో బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేస్తున్నారని వివరించారు. ఈ నలుగురు నిందితులకు 10 వేలకు పైగా

మిగతా 2లో




## రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించినందుకు కృతజ్ఞతలతో అభిమానం చాటుకున్న కాలనీల వాసులు

### మధు యాష్కికి వెల్లువెత్తిన అభినందనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం తూర్పు కాలనీల వాసుల సమస్యను పరిష్కరించిన నేపథ్యంలో మధు యాష్కికి వనస్థలిపురం తూర్పు కాలనీలు అయిన కమలానగర్, ఆంధ్రకేసరినగర్ కాలనీ వాసులు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ప్రైవేట్ వ్యక్తులు వేసిన కేసుల కారణంగా సాహెబ్‌నగర్ సర్వేనెంబర్ 2 నుంచి 8 వరకు ఉన్న ఆ కాలనీలలో రిజిస్ట్రేషన్‌లపై కొన్ని నెలల కిందట స్టేటస్‌కో విధించడంతో కాలనీల ప్రజలు ఆంధోళనకు గురయ్యారు. తమ సమస్య పరిష్కరించాలని మధు యాష్కి కి విన్నవించారు. కాలనీల వాసుల సమస్యపై వెంటనే స్పందించిన మధుయాష్కి ఇబ్రాహింపట్నం ఆర్డీవో తో మాట్లాడి స్టేటస్‌కో ఎలా ఇస్తారని వెంటనే ఎత్తివేయాలని చట్టపరమైన నిబంధనలు వివరించి సూచనలు చేశారు. ఈ క్రమంలో మూడురోజుల కిందట ఆర్డీవో స్టేటస్ కో ఎత్తివేయించడంతో మధుయాష్కి ని కాలనీకి ఆహ్వానించిన ప్రజలు సన్మానాలు, సత్కారాలతో కృతజ్ఞతలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా తాను పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలని ఎల్బీనగర్‌లో పని చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజలు తమ క ష్టార్జితంతో కొనుకున్న స్థలాలను 40 ఏళ్ల తరువాత ఎవరో వచ్చి ఇది మా స్థలం అంటే ప్రజల మనోవేదన ఎలా ఉంటుందో తనకు తెలుసు అన్నారు. ఒక న్యాయవాదిగా ఈ రిజిస్ట్రేషన్ల సమస్యను ఎలా పరిష్కరించాలో ఆర్డీవో తో మాట్లాడి తగిన సూచనలు ఇచ్చానన్నారు. ఈ క్రమంలోనే రిజిస్ట్రేషన్ల నిలుపుదలపై స్టేటస్‌కో ఎత్తివేసి సమస్య పరిష్కారమైన నేపథ్యంలో ఈర్ష్యబుద్ధితో కొందరు కాలనీ వాసులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. కాలనీ వాసులపై బెదిరింపులకు పాల్పడితే తాటతీస్తానని, ఎల్బీనగర్‌లో రౌడీయిజం నడపనివ్వనని యాష్కి పేర్కొన్నారు. 24 గంటలు తాను అందుబాటులో ఉంటానని ఏ ఆపద వచ్చినా తనకు ఫోన్ చేయాలని కాలనీ వాసులకు సూచిచారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగోని రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, నాయకులు పటోళ్ల మాధవరెడ్డి, భీమిడి రామకృష్ణారెడ్డి, కాలనీ అధ్యక్షులు టి.వి రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి దివాకర్, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, మదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఐ ఆర్టిఎక్స్ 50 సిరీస్ ల్యాప్‌టాప్‌ల గ్రాండ్ లాంచ్ - విశాల్ పెరిఫెరాల్స్




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : విశాల్ పెరిఫెరల్స్ నుండి వికాస్ హిసారియ, ప్రొడక్ట్ కమ్యూనిటీ మార్కెటింగ్ మేనేజర్ హర్షవర్ధన్ ప్రభు మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ మేనేజర్ శివంగి భదౌరియా తో కలిసి, వేగవంతమైన సిరీస్ ల్యాప్‌టాప్‌లలో ఒకటైన ఎంఎస్ఐ ఆర్టిఎక్స్ 50 సిరీస్ ల్యాప్‌టాప్‌లను మంగళవారం హైదరాబాద్‌లోని బేగంపేటలోని విశాల్ పెరిఫెరల్స్‌లో ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ టెక్నాలజీ రిటైలర్ మరియు అధీకృత ఎన్ఎస్ఐ భాగస్వామి అయిన విశాల్ పెరిఫెరల్స్, జూన్ 25, 2025న దాని ఫ్లాగ్‌షిప్ బేగంపేట బ్రాంచ్‌లో వేగవంతమైన ల్యాప్‌టాప్‌లలో ఒకటైన ఎంఎస్ఐ ఆర్టిఎక్స్ 50 సిరీస్ ల్యాప్‌టాప్‌లను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నట్లు గర్వంగా ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన లాంచ్ తదుపరి తరం కంప్యూటింగ్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, అధిక-పనితీరు, ఏ ఐ - శక్తితో పనిచేసే పరికరాలను కోరుకునే గేమర్‌లు, సృష్టికర్తలు మరియు నిపుణులకు అత్యాధునిక ఆవిష్కరణలను అందిస్తుంది అని తెలిపారు. వెక్టర్ సిరీస్ ?2,99,990 నుండి ప్రారంభమవుతుంది మరియు




శక్తి, శైలి మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సామర్థ్యాలను కోరుకునే నిపుణులకు అనువైనది అని వివరించారు. ఈ అద్భుతమైన ల్యాప్‌టాప్‌లు ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్ని విశాల్ పెరిఫెరల్స్ శాఖలలో, విశాల్ పెరిఫెరల్స్ నిర్వహించే ఎంఎస్ఐ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లో మరియు www.vishalperipherals.com ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి. బేగంపేట స్టోర్‌లో జరిగే గ్రాండ్ లాంచ్‌కు హాజరయ్యే కస్టమర్‌లు ప్రత్యక్ష ప్రదర్శనలు, ప్రత్యేక ఆఫర్‌లు మరియు వారి అవసరాలకు సరైన వ్యవస్థను ఎంచుకోవడంలో నిపుణుల మార్గదర్శకత్వాన్ని అనుభవిస్తారు. విశాల్ పెరిఫెరల్స్‌లో మాత్రమే పనితీరు కంప్యూటింగ్ యొక్క భవిష్యత్తును అనుభవించగలరని తెలిపారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసంతోపాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రి ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒకప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ గా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయులు పీడి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధి రామేశ్వర్, నర్సింహులు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తన జన్మదినం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ కు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో పాగా వేయడమే లక్ష్యంగా పనిచేస్తామని సీఎంకు వివరించామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. అందరూ కలసి కట్టుగా పోరాడి విజయం సాధించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు.

## ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు

# చరిత్రలో నిలిచిపోవాలి



**మొదటి పేజి తరువాయి :**ముఖ్య నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చరిత్రాత్మకమైన మహిమ గల ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అమ్మవారి సేవ చేసుకుందాం అని సూచించారు. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన స్థానికులు సహకారం లేకపోతే విజయవంతం కాదు అని స్పష్టం చేశారు. జోగినీల దర్శనానికి ప్రత్యేక సమయం కేటాయించబడ్డదని తెలిపారు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు ఆతిథ్యం ఇవ్వాలని కోరారు. బోనాలు జాతర జరిగే ప్రాంతంలో త్రాగునీటి సరఫరా అవసరమైతే రెండు సార్లు ఇవ్వాలని వాటర్ బోర్డ్ అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు కానీ, బోనం ఎత్తుకొని వచ్చేవాళ్ళకి కానీ ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గోల్కొండ ,ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట , లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి. బోనము ఎత్తుకున్న వాళ్ళకి ప్రధాన్యత ఇవ్వబడుతుందని స్పష్టం చేశారు. డెక్కన్ మానవ సేవ సమితి , మతాల ఫౌండేషన్ ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయని వివరించారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తున్న ముఠా అరెస్ట్

**మొదటి పేజి తరువాయి :**ఫాలోవర్లు ఉన్నారని వెల్లడించారు.బెట్టింగ్ వల్ల యువకుడు నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నాడని డీసీపీ సాయిశ్రీ చెప్పారు. కమీషన్తోనే ఒక్కొక్కరు రూ.50 లక్షలు సంపాదించినట్లు గుర్తించామన్నారు. బెట్టింగ్లో తెలుగు ప్రజలే లక్ష్యంగా మోసం చేస్తున్నారని వివరించారు. ఈ ఇన్ఫ్లుయెన్సర్లు 2019 నుంచి బెట్టింగ్ యాప్లను ప్రమోట్ చేస్తున్నారని పేర్కొన్నారు. 10 విదేశీ వెబ్సైట్లను నిందితులు ప్రమోట్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇప్పుడు నలుగురు నిందితులను అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు డీసీపీ సాయిశ్రీ తెలిపారు.

## జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకుడు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ జన్మదినం సందర్భంగా నల్లగండ్ల గ్రామంలోని శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని శ్రీ కృష్ణ యూత్ అధ్యక్షుడు అభిషేక్ గౌడ్, నాయకులు రోహిత్ గౌడ్, వివేక్ గౌడ్ సందర్శించి రక్తదాన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అండగా నిలిచారని, ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రాఘవరావు, శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్ ముదిరాజ్, నల్లగండ్ల ప్రధాన కార్యాలయం అధ్యక్షుడు భీమను ఆదిత్య ముదిరాజ్, నాయకులు మల్లికార్జున్ యాదవ్, బాలకృష్ణ, యాదగిరి, సతీష్, భాస్కర్, జయసాయి, రాజు, శివానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఇరాన్‌పై దాడికి తెగబడడం గర్హనీయం

## తెలంగాణ వామపక్ష పార్టీల ఖండన




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో తనకు ఉన్న ఆర్థిక బలాన్ని ఆసరా చేసుకుని ప్రపంచ దేశాలను మూడో ప్రపంచ యుద్ధం వైపు నెట్టివేస్తోందని వామపక్ష పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకాలం పరోక్ష పాత్ర పోషిస్తు వివిధ దేశాల మధ్య యుద్ధాన్ని సృష్టించిన అమెరికా ఇప్పుడు ప్రత్యేక్షంగా ఇరాన్ దాడికి తెగబడడం గర్హనీయమని వారు పేర్కొన్నారు. ఇరాన్ పై అమెరికా బాంబుల దాడిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నారాయణగూడ వైఎంసిఏ చౌరస్తా వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఎ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ , హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి, డి.జి.నరసింహా రావు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.గోవర్ధన్, సాధినేని వెంకటేశ్వర రావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హన్మేష్, సూర్యం ,ఎస్ ఎల్ పద్మ, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గాధగోని రవి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, ఎస్ యు సి ఐ (సి)రాష్ట్ర కార్యదర్శి మురహరి, హైదరాబాద్ కార్యదర్శి తేజ, ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి. సురేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్షతో ప్రపంచ దేశాలను మూడో ప్రపంచ యుద్ధం వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే రష్యా ఉక్రేయిన్ మధ్య యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహించిన ట్రంప్ ఇటీవల వరకు పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడి చేసేలా చేయగా తాజా ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధానికి పుర్పిగొల్పడమే కాకుండా అణు అయుధాల పేరుతో అమెరికా ఇరాన్ శక్తివంతమైన బాంబుల వర్షం కురిపించడం దుర్మార్గమన్నారు. కశ్మీర్ పహల్గామాలో ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులపై శిబిరాలపై భారత్ సైన్యాలు అపరేషన్ సిందూర్ చేపడితే ట్రంప్ భారత్ మద్దతు పలికినట్లే పలికి రెండు రోజుల్లోనే పాకిస్తాన్ వంతపాడడమేకాకుండా ఇరు దేశాల మధ్య కాల్పుల విమరణకు తనవల్లే సాధ్యమైందంటూ ఈ దేశ సౌరభౌమ అధికారాన్ని కించపర్చినా మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం ఒక్క మాట కూడ మాట్లాడేలేదన్నారు. భారత దేశ ప్రధానిగా అమెరికా యుద్ధ కాంక్షకు వ్యతి రేకంగా తక్షణమే మోదీ తన గళాన్ని వినిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేషం, మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు పడాల నళిని, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ వలివుల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్వలేకన్తి శ్రీకాంత్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖా స్తు చేసుకున్న పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగ ళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మౌలాలి డివిజన్ కు చెందిన లబ్ధిదారులు వరుసగా చంద్రకళ కు రూ.21,000, సునీత కు రూ.21,000, మోహన్ కు రూ 21,000, వినాయక్ నగర్ డివిజన్ కి చెందిన ఇందిర కు రూ 60,000లు సీఎం రేవంత్ రెడ్డి మం జూరు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్,అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరనగర్ కాలనీ లో బేబీ డ్రైన్ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ లో బేబీ డ్రైన్ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, సతీష్, నాగేశ్వరరావు, బీజేపీ సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ ,సాయిబాబు, శివగౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ ,కిరణ్ ,నటరాజ్ రమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలివ్ డైమండ్స్ మొదటి షోరూం ప్రారంభం

- హాజరైన మిస్ యూనివర్స్ తెలంగాణ 2025 మిస్ కశ్వి
- మిస్టర్ ఇండియా 2024 విజేత డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నూతన శైలిలో లగ్జరీని పరిచయం చేస్తూ, "ఎలివ్" డైమండ్స్ బ్రాండ్ హైదరాబాద్‌లో మొట్ట మొదటి షోరూం ని లాంచ్ చేసింది. తిబరుమల్ జ్యువెల్స్‌కు చెందిన ఈ ప్రీమియం డైమండ్ బ్రాండ్ ఫ్లాగ్‌షిప్ షోరూంను మంగళవారం కోకాపేటలో ఘనంగా ప్రారంభించారు. మిస్ యూనివర్స్ తెలంగాణ 2025 మిస్ కశ్వి, మిస్టర్ ఇండియా 2024 విజేత డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బ్రాండ్ ప్రతినిధులు పంకజ్ గుప్తా, త్రిశాంక్ గుప్తా, అభిరాం అగర్వాల్‌తో పాటు షోరూం సిబ్బంది ఈవెంట్ లో పాల్గొన్నారు.

ఈ ప్రారంభోత్సవంలో 'చార్మినార్ కలెక్షన్' ఆవిష్కరించారు. హైదరాబాద్ స్థాపనానికి ప్రతీకగా నిలిచే చార్మినార్ స్ఫూర్తితో, ఈ కలెక్షన్‌ను ప్రముఖ డిజైనర్ పంకజ్ గుప్తా రూపొందించారు. ప్రతి ఆభరణం హస్తకళతో తయారు చేయబడిందని, ఎలాంటి మాస్ ప్రొడక్షన్ జరగదని "ఎలివ్" డైమండ్స్ పేర్కొంది. ప్రతి ఆభరణం ప్రత్యేకం గా ఉంటుంది %-% నాజూకుగా, సొగసుగా ఉంటుంది. సంస్థ లాభాల్లోని కొంత భాగాన్ని 'బేటీ బచావో, బేటీ పడావో' ఉద్యమం హస్తకారుల సంక్షేమానికి కేటాయిస్తామని "ఎలివ్" డైమండ్స్ యాజమాన్యం తెలిపింది. భవిష్యత్‌లో బంజారాహిల్స్, కొంపల్లి, వరంగల్, కోయంబత్తూర్ అలాగే అంతర్జాతీయంగా యునైటెడ్ స్టేట్స్ వంటి ప్రదేశాల్లో విస్తరణను లక్ష్యంగా పెట్టుకుంది "ఎలివ్" డైమండ్స్.

## వావ్! మోమో కొత్త ఆవిష్కరణ గ్లూటెన్ ఫ్రీ మోమోలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆరోగ్యవంతులకోసం ప్రత్యేక శ్రేణి భారతదేశపు అతిపెద్ద దేశీయ క్యూఎస్ఆర్ బ్రాండ్ వావ్! మోమో గ్లూటెన్ ఫ్రీ మోమోల శ్రేణిని మార్కెట్‌లోకి విడుదల చేసింది. క్వినోవా, శనగల ఆధారంగా తయారైన ఈ మోమోలు దేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టబడ్డవిగా కంపెనీ ప్రకటించింది. ఆరోగ్యంపై దృష్టి కలిగిన వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ ఆవిష్కరణ ద్వారా రుచి, పోషకాహారాన్ని సమపాళ్లలో అందించాలన్నదే లక్ష్యమని సంస్థ వెల్లడించింది. ఆహార నియమావళులతో జీవించే వారు తరచూ స్ట్రీట్ ఫుడ్ ఆనందం నుంచి వంచితులవుతున్నారన్న వాస్తవాన్ని గుర్తించిన వావ్! మోమో, ఈ కొత్త శ్రేణి ద్వారా ఆరోగ్యవంతమైన పరిపూర్ణ రుచిని అందించేందుకు ముందుకొచ్చింది. గ్లూటెన్‌కు అలెర్జీ ఉన్నవారు, ఆరోగ్యంపై అవగాహన కలిగిన ఫిట్‌నెస్ అభిమానులు ఈ కొత్త రుచుల్ని ఆస్వాదించవచ్చని పేర్కొంది. ప్రస్తుతం భారత గ్లూటెన్-ఫ్రీ ఆహార, పానీయాల మార్కెట్ విలువ 22.25 మిలియన్ల డాలర్లుగా ఉండగా, 13.93 శాతం వృద్ధి రేటు కొనసాగుతోందని అధ్యయన నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వావ్! మోమో తీసుకున్న ముందడుగు ఆరోగ్యవంతమైన క్యూ ఎస్ ఆర్ విభాగానికి కొత్త దిశను ఇవ్వనుంది. ఈ ఉత్పత్తుల్ని ప్రచారం చేయడానికి ప్రముఖ సెలెబ్రిటీ చెఫ్ రణవీర్ బ్రార్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న సంస్థ, "రుచి, ఆకృతి, అనుభవం" విషయంలో ఈ మోమోలు తనను ఆశ్చర్యపరిచాయని చెఫ్ వ్యాఖ్యానించారు. "రుచికి రాజీ పడకుండా ఆరోగ్యాన్ని అందించగలిగిన వంటకమే గొప్ప వంటకం" అన్నారు. వావ్! మోమో ఫుడ్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ సాగర్ దర్యాని మాట్లాడుతూ, "మోమో అనేది మేము ఎప్పుడూ ఒక భావోద్వేగ అనుభూతిగా పరిగణిస్తాం. అందుకే అందరికీ అందుబాటులో ఉండేలా, మినహాయింపుల్లేని అనుభవంగా మార్చాలన్నదే మా లక్ష్యం" అన్నారు. ప్రస్తుతం ఈ గ్లూటెన్-ఫ్రీ మోమోలు 11 ప్రధాన మెట్రో నగరాల్లో అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. 2008లో ప్రారంభమైన వావ్! మోమో ఫుడ్స్, ప్రస్తుతం వావ్! మోమో, వావ్! చైనా, వావ్! చికెన్, వావ్! కుల్ఫీ వంటి బ్రాండ్లతో దేశవ్యాప్తంగా 700కి పైగా స్టోర్లను నిర్వహిస్తోంది. ఎఫ్ఎంసీజీ, హొరెకా విభాగాల్లోనూ విస్తరణకు సిద్ధమవుతోందని సంస్థ తెలిపింది. తద్వారా రాబోయే మూడేళ్లలో 1500కి పైగా స్టోర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది.

## సుల్తాన్ బజార్ పిఎస్‌కు నూతన ఎస్సైలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైలుగా కె . స్వామి, పి సాయిరాం లు మంగళ వారం విధుల్లో చేరారు. గతంలో స్వామి సైఫాబాద్ పిఎస్ లో , సాయిరాం టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ.. విధి నిర్వహణలో రాజీ పడబోమని అన్నారు. చట్ట ప్రకారం పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో నిక్కచ్చిగా వ్యవహరిస్తామని చెప్పారు. ఇన్స్పెక్టర్ కె. నరసింహ సూచన మేరకు స్టేషన్ పరిధిలో విధులను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE cum XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O. S. No.417OF 2025
1. Garnepudi Rukmini Annapurna&2 others ... Plaintiffs
AND
1. The Tahsildar, Abdullapurmet Mandal,
2. All concerned ...Defendants
To,
All Concerned ... Defendant No.2,
PUBLIC NOTICE
Please take notice that the Plaintiffs1.Smt. GARNEPUDI RUKMINI ANNAPURNA, W/o. Late Garnepudi Kusuma Hara Prasada Rao, aged about 55 years, Occ: House Wife, 2.Ms. GARNEPUDI SAI RAJASRI, D/o. Late Garnepudi Kusuma Hara Prasada Rao, aged about 25 years, Occ: Nil, 3.Ms. GARNEPUDI SRI LEKHA, D/o. Late Garnepudi Kusuma Hara Prasada Rao, aged about 24 years, Occ: Pvt. Employee, All are R/o. H.No.6-159, Flat No.102, 1st Floor, Surya Homes, Sudharshan Reddy Nagar, HMT Chintal, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana - 500054, filed the above suit against the Defendants vide O.S. No.417/2025on the file of the above said Hon'ble Court to declare them as Legal Heirs of Late Sri GARNEPUDI KUSUMA HARA PRASADA RAO, S/o. Late SriGarnepudi Venkateswarlu,in respect of the Propertyi.e., the Open Land bearing Plot No.93, in Survey Nos.963 & 964, admeasuring 202 Sq. Yards or 168.88 Sq. Mtrs., Situated at Koheda Village & Grampanchayath, Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana State and the said suit stands posted to 08-07-2025.If any person having any objections in granting said relief may appear before the above said Hon'ble Court on 08-07-2025 at 10.30 A.M. either in person or through Advocate, failing which, the matter will be heard and decided as exparte.
// BY ORDER OF THE HON'BLE COURT //
G. MALYADRI YADAV
Advocate
48-348/1, Ganesh Nagar,
Chintal, HYDERABAD-54.
Cell No.7799473803.

ON LINE AUCTION
Shankar Ramchandra
AUCTIONEERS (GOVERNMENT AUCTIONEERS)
128, M.G. Road, Camp, Pune-1. PH.: 26340418
PUNE MAHANAGAR PARIVAHAN MAHAMANDAL, PUNE
On 03/07/2025 from 11:00 AM onwards on our website **www.srauctioneers.co.in** The following Scrap Buses will be sold.Tata / Van - 204 Nos. Inspection @ 1] Sutarwadi / Balewadi / Shewalewadi / Katraj Depot / Hadapsar / Market Depot / Kothrud / Upper Depot. From 23/06/2025 To 02/07/2025From 10 Am To 4 Pm. 2] On the day of E-auction computer are made available to parties who face any problem during bidding for the same please contact Mr. Anil Patil - 7499002611

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు జులై 9 దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించారని, కార్మికులందరూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ కి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం శతాబ్ద కాలంగా అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టం అవుతుందని కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఆదివారాలు, పండుగలు సందర్భంగా అందరికి వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లులు స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందినీ నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాల్లో భద్రత కల్పించే దానికోసం ఎన్నిసార్లు విన్నవించిన పని భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కార్మికులకు భద్రత కల్పించి, పని ప్రదేశాల్లో ప్రమాదాలనీ నివారించాలన్నారు. ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జూన్ మాసంలో అందజేసే చీపుర్లు బట్టలు చెప్పులు కోట్లు సబ్బులు సకాలంలో అందజేయాలని గతంలో మాదిరిగా బట్టలు కుట్టించి ఇవ్వవలెనని లేదా బట్టలకు కుట్టుకూలీ ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. పే స్లిప్పులు కార్మికులందరికీ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి పెంటయ్య, సత్యనారాయణ చేన్నయ్య, గురవయ్య మహిపాల్, నరసింహ, నాగ శేషు, టి శ్రీను, బాలయ్య, శ్రీరాములు, కురుమూర్తి, బుజ్జమ్మ, ఎర్రమంజిలి, మమత, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా ప్రకటించిన తర్వాతనే బోనాల ఉత్సవాల విశిష్టత మరింత పెరిగింది

## సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మంగళవారం సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జాయినీ మహంకాళి ఆలయం వద్ద వచ్చే నెల 13 వ తేదీన నిర్వహించనున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే బోనాల ఉత్సవాలను నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. నాటి నుండి ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా లక్షలాది మంది వస్తారని వివరించారు. బోనాల ఉత్సవాలు అంటేనే ప్రధానంగా గోల్కొండ, సికింద్రాబాద్, పాత బస్తీ ప్రాంతాలలో ఎంతో సందడి ఉంటుందని చెప్పారు. వచ్చే నెల 13 వ తేదీన నిర్వహించే మహంకాళి అమ్మవారి జాతర, 14 వ తేదీన నిర్వహించే రంగం,



అంబారీ పై. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.

# సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నాం

## -మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 78వేల కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడానికి సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నాం.అందుకు 5వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడిని పెడుతున్నామని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ తెలిపారు.నోయిడాలో 400వ షోరూం ప్రారంభించిన విషయమై ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా మలబార్ బ్రాండ్ విస్తరఫకు వేగవంతమైన అడుగులు వేస్తున్నాం అన్నారు.ప్రస్తుతం తమ టర్నోవర్ 63వేల కోట్లు ఉందన్నారు.13 దేశాల్లో సేవలను అందిస్తున్న తమ సంస్థ ఆదాయాన్ని 78వేల కోట్లకు పెంచేందుకు 15 దేశాల్లో,భారత్ లోని 22 రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాల్లో సంస్థ శాఖలను విస్తరిస్తున్నామని వివరించారు.తమ లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన కస్టమర్లు, నిర్వహణ బృందం సభ్యులు,వాటాదారులు, ఇతర ష్లేక్ హెరీల్డర్స్ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న విజయారెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ రామకృష్ణ నగర్, ఎర్రమంజిల్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయము 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి. విజయ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బస్తి వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# 'బస్‌పాస్ ఛార్జీలను తగ్గించాలి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలు మధ్యతరగతి ప్రజలను అధోగతి పాల్జేస్తుందని తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండే షన్ వ్యవస్థాపకులు గోపరాజు రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. తాజాగా ఆర్టీసీ బస్‌పాస్ ఛార్జీలు పెంచడం దారుణమని ఆయన పేర్కొన్నారు.ఆర్టీసీ మెట్రోపాస్‌పై రూ300 పెరిగాయని, అన్నిక్యాటగిరీల్లో బస్ పాస్‌లపై మునుపెన్నడూ లేనివిధంగా సామాన్యులపై ఆర్టీసీ ఆర్థికభారాన్ని మోపిందన్నారు .ఆర్టీసీ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరారు.కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైన ఈ సందర్భంలో ఆర్టీసీ బస్‌పాస్ ఛార్జీల పెంపుదల మూల్గేనక్కపై తాటిపండు పడిన చందాన వుందని, ప్రభుత్వం,ఆర్టీసీ వెంటనే స్పందించి సామాన్యులపై ఆర్టీబస్‌పాస్‌ల ఛార్జీల పెంపుదలను త గ్గించాలని గోపరాజు డిమాండ్ చేసారు. మెట్రో రైలు ఛార్జీల పెంపుదలను పూర్తిగా తగ్గించాలని కోరారు. వాహనాలపై చలాన్లు వేస్తూ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులపై ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు. మెట్రోరైలు, ఆర్టీసీ బస్‌పాస్‌ల పెంపుదల, వాహనాలపై చలాన్ల భారం..ఇలా అన్నివైపుల నుండి సామాన్యులపై ప్రభుత్వం ఛార్జీల మోతను మోగిస్తూ ఊపిరి ఆడకుండా చేస్తుందని,కన్నీరు పెట్టిస్తుందని గోపరాజు రవి పేర్కొన్నారు. తక్షణమే ప్రజారవాణ వ్యవస్థలో ప్రజలపై భారలు మోపకుండా చర్యలు చేపట్టాలని గోపరాజు రవి ప్రభుత్వాన్ని కోరారు.

## యుపిఎస్సీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం

## ఏర్పాటు-ఇన్‌ఛార్జీ డి.ఆర్.ఓ. శ్రీధర్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ కేంద్రంలో జూన్,21,22 తేదిల్లో రెండు సెషన్లలో రెండు కేంద్రాల్లో ఇండియన్ స్టాటిస్కిటల సర్వీస్,ఇండియన్ ఏకానామిక్ సర్వీస్ పరీక్షలు జూన్,21,22 తేదిల్లో ఒకే కేంద్రంలో రెండు సెషన్లలో కంబైండ్ జియో సైంటిస్ట్ పరీక్షలు యుపిఎస్సీ ఇన్‌చార్జీ డి.ఆర్.ఓ. శ్రీధర్ అన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

# అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటలని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి అన్నారు. డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మంగళవారం బీజేపీ నగర కార్యాలయంలో మొక్కలను నాటారు. అనంతరం లంకల దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. చెట్లను కాపాడుకోవడం ద్వారా మనకు భవిష్యత్ తరాలకు ప్రయోజనాలు ఉన్నాయన్నారు . చెట్లను పెంచుకోవడం ద్వారా అధిక వర్షపాతంతో పాటు కాలుష్య నిర్మూలన జరుగుతుందని చెప్పారు. కేంద్ర మంత్రి %డ% రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సమాజంలో డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సమత, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, పందిర్ల ప్రసాద్, రమేష్ యాదవ్, సుభాషిణి, అనంత లక్ష్మి, జ్యోతి, నందు తదితరులు పాల్గోన్నారు.

## సాంకేతిక విద్య విధానమే

# సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విజయం

- సాయిరాం కాన్వెంట్ స్కూల్ చైర్మన్ బుచ్చిరెడ్డి
- విశాలమైన తరగతి గదులు
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన
- ఐఐటి నీట్ జెఈఈకి ఫౌండేషన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నేటి విద్యా విధానంలో కార్పొరేట్ స్కూల్స్ వచ్చి లక్షల డొనేషన్లతో ఫీజులు పెట్టి మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని అదేవిధంగా మూస పద్ధతికి బట్టి విధానానికి స్వస్తి పలికి మంచి విద్య విధానాన్ని అందిస్తూ వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామన్నారు.

మా సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రత్యేకతలు

విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ క్లాసులు అందిస్తూ మెరుగైన విద్యకు బాటలు వేస్తున్నామన్నారు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నాం. సాయిరాం విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించారని అందుకు నిదర్శనం దేశ విదేశాల్లో స్థిరపడ్డ వారు డాక్టర్లుగా ఇంజనీర్లుగా సైంటిస్టులుగా సాఫ్ట్వేర్ గాను ఇంజనీర్లు లాయర్లుగా ఎదిగారని తెలియపరుచుటకు మాకు ఎంతో గర్వంగా ఉందని మా విద్యా సంస్థలలో చదివించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు







సాయిరాం విద్యాసంస్థల డైరెక్టర్ సాయిరాం సూర్య ప్రతినిధులతో మాట్లాడుతూ.. గత 34 సంవత్సరాలుగా

కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా,, ఐఐటి జె ఈ ఈ ఫౌండేషన్ వేస్తున్నామని సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్

రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ లోని సాయిరాం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నడిపిస్తు న్నామని ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామనితెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థుల కోసం అతి తక్కువ ఫీజులతో విద్యార్థులకు బంగారు బాటలు వేస్తున్నామని గ్లోబలైజేషన్ వచ్చిన తర్వాత విద్యా విధానంలో ఎన్నో మార్పులు వచ్చాయని వాటికి తగ్గట్టుగా ఐఐటి , నీట్, జెఈఈ ఫౌండేషన్ హయ్యర్ ఎడ్యుకేషన్ కు ముందే గట్టి పునాదులు వేస్తున్నామన్నారు . మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక విద్యా విధానాన్ని అందిస్తున్నామన్నారు.

# 100 రోజులు రాగి జావ పంపిణీ





ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భగవాన్ శ్రీ సత్య సాయి బాబా దివ్యఅనుగ్రహ ఆశీర్వాదం తో, హిమాయత్ నగర్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 100 రోజుల నిరంతర రాగి జావ పంపిణీ సేవా కార్యక్రమం చిక్కడపల్లి లో విజయవంతంగా ముగిసింది. ప్రతీ రోజు 900 గ్లాసుల రాగి జావ స్థానిక ప్రజలకు, అవసరమైనవారికి సేవారూపంగా అందించబడింది. ఈ సేవా కార్యక్రమం శ్రీ సత్య సాయి శతవత్సర జన్మోత్సవ వేడుకలలో భాగంగా, భక్తి, శ్రద్ధలతో కొనసాగింది. టి. వేణుగోపాల్ గారి నివాసంలో ముగింపు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ ఎమ్. రావు అతిథిగా హాజరై, సేవలో పాల్గొన్న వారిని అభినందించారు. 100 రోజుల నిరంతర సేవ సందర్భంగా, చివరి రోజున 800 మందికి నారాయణ సేవ లో భాగంగా అన్నదానమునిర్వహించి, పరిపూర్ణం కావించారు.

# బాధితులకు న్యాయం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ లోని పేదల పక్షాన వారికి అండగా నిలిచి న్యాయం చేసిన మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, బాధితులు తర పున స్థానిక కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కార్పొరేటర్, బాధితులతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిసి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ.. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మి నరసింహనగర్, న్యూ వెంకటే శ్వర్ నగర్, హిల్ టాప్ బస్తి వాసులకు దేవా దాయశాఖ భూములకు సంబంధించిన విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా నివ సిస్తున్న వారి ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అందజేశారని చెప్పారు. సమాచారం అందు కున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించి బాధితులను పరామర్శించి వారికి న్యాయం చేస్తానని హామీనిచ్చి వారి పక్షాన నిలబడి కోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఎమ్మెల్యే, తన సొంత డబ్బులతో లాయర్ ను ఏర్పాటు చేయించి, వారి ద్వారా బాధితులకు పర్మి నెంట్ స్టే ఆర్డర్ తెప్పించి శాశ్వత పరిష్కారం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న, బైరు అనిల్, సిద్ధి రాములు,కృష్ణ గౌడ్, కాటంరాజు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# మంజీందర్ సింగ్ ఫుల్‌కు కెమిస్ట్రీలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంజీందర్ సింగ్ ఫుల్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. నిరంతర ప్రవాహ రసాయన శాస్త్రాన్ని ఉపయోగించి కీలకమైన క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐలు) సంశ్లేషణపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల, సహ-సూపర్ వైజర్ పీఐ ఆగ్రో కెమికల్స్ హెడ్ డాక్టర్ ప్రథమ ఎస్. మణికర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మంజీందర్ సింగ్ చేసిన పరిశోధన ఫ్లో కెమిస్ట్రీపై దృష్టి పెట్టి, ఔషధ ఉత్పత్తి ప్రక్రియలను వేగంగా పునర్నిర్వచిస్తున్న రసాయన సంశ్లేషణలో అధునాతన, పరివర్తనాత్మక వేదికగా నిలిచిందన్నారు. సాంప్రదాయ బ్యాచ్ ప్రాసెసింగ్ కంటే గణనీయమైన ప్రయోజనాలను అందిస్తూ, మెరుగైన భద్రత, తగిన ప్రతిచర్య సమయాలు, మెరుగైన స్కేలబిలిటీతో సహా,ఫ్లో కెమిస్ట్రీ మరింత సమర్థవంతమైన, పర్యావరణ అనుకూలమైన ఔషధ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. ఈ వినూత్న విధానం ప్రపంచ వ్యాప్తం గా ఆదరణ పొందుతోందని, విద్యా పరిశోధన, పారిశ్రామిక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందని వారు ఆశాభావం వ్యక్తపరిచారు.

డాక్టర్ మంజీందర్ సింగ్ అధ్యయనం పర్యావరణ అనుకూల రసాయన శాస్త్రంలో మాత్రమే కాకుండా ,ప్రయోగశాల స్థాయి ఆవిష్కరణలను, పారిశ్రామిక స్థాయి పరిష్కారాలలోకి అనువదించడంలో కూడా అర్థవంతమైన పురోగతిని అందిస్తుందని డాక్టర్ రాంబాబు వ్యాఖ్యానించారు.

డాక్టర్ మంజీందర్ సింగ్ సిద్ధాంత వ్యాసాన్ని భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం పూర్వ కార్యదర్శి డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ కూడా స్వయంగా పరిశీలించినట్టు తెలియజేశారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విజయం గీతం యొక్క విద్యా నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ చేతిలో చావుదెబ్బ తిన్న బిజెపి

- జూబ్లీహిల్స్ స్థానంలో పోటీకి యువజన

- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గుజరాత్, పంజాబ్‌లలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అద్భుతమైన విజయంతో బీజేపీ కు చావుదెబ్బ తగిలిందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పారదర్శక పనితీరు చూసి ఇటీవలే జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ రెండింటినీ ప్రజలు తిరస్కరించారని తెలిపారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ కార్యాలయం నుండి మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. గుజరాత్‌లోని విసావదర్ స్థానంలో మరియు పంజాబ్‌లోని లూధియానా వెస్ట్ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ అద్భుతమైన విజయం ఆప్ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని నింపిందని, ఈ ఉప ఎన్నికలలో కూడా విజయం సాధించి విజయ ఆధిక్యాన్ని మెరుగుపరచిందన్నారు. ప్రధాని మోదీ బూటకపు మాటలను, కాంగ్రెస్ పార్టీ చేతగానితనాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కటే ప్రత్యామ్నాయం అని అందుకే ప్రజలు ఆదరిస్తున్నారన్నారు.

ఉప ఎన్నికలలో విజయాలు ఆప్ జాతీయ ప్రణాళికలకు అనుగుణంగా వస్తున్నాయని, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టాలని అలాగే హైదరాబాద్ జూబిలీ హిల్స్ అసెంబ్లీ స్తానం నుండి కూడా పోటీ చేయాలనీ యోచిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ డేతో సంకెళ్లు

**డాక్టర్ దాసి నాగరాజు**




కొంపల్లి, మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రశ్నించిన అతి చీకటి కాలం ఎప్పుడు ఉందంటే, అది 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకూ విధించిన ఎమర్జెన్సీ (ఆపత్‌కాలం). భారత రాజ్యాంగ చరిత్రలో ఇదొక తీవ్రమైన క్రమం తప్పిన ఘట్టం. ప్రతీ సంవత్సరం జూన్ 25న బ్లాక్ డేగా గుర్తుచేసుకుంటూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని ప్రజాస్వామ్య పార్టీల వారు నొక్కి చెబుతారు. 1975లో అప్పటి కాంగ్రెస్ ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వ్యతిరేకత పెరిగింది. అలహాబాద్ హైకోర్టు ఆమె ఎంపీగా ఎన్నిక అవడం అక్రమమని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో ఆమె పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. కానీ తన అధికారం కోల్పోకుండా ఉండేందుకు ఆర్టికల్ 352 ప్రకారం దేశంలో అపత్‌కాలం(ఎమర్జెన్సీ) విధించారు. దీంతో మూల హక్కులు స్తంభింపజేయబడ్డాయి. విపక్ష నాయకులను, నిజమైన దేశ భక్తులను వేలమందిని అరెస్టు చేశారు. బలవంతపు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు (స్టెరిలైజేషన్) చేపట్టారు. అధికార దుర్వినియోగం అమాంతం పెరిగింది. ప్రతిఘటనలు, ప్రజల పోరాటం ఈ అపత్‌కాలానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు పోరాటం ప్రారంభించారు. ముఖ్యంగా జయప్రకాశ్ నారాయణ, అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ, మొరార్జీ దేశాయ్, జార్జ్ ఫెర్నాండిస్ వంటి నాయకులు ప్రజాస్వామ్య రక్షణకు ముందుండి పోరాడారు 1977లో ఎన్నికలు నిర్వహించగా, ప్రజలు ఇందిరా గాంధీకి గట్టి బుద్ధి చెప్పారు. ఆమె పార్టీ ఘోరంగా ఓడిపోయింది. మొరార్జీ దేశాయ్ నేతృత్వంలో జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, దేశానికి తిరిగి ప్రజాస్వామ్యాన్ని అందించారు. ఎమర్జెన్సీ దినం ప్రజలకు "ఎప్పుడు అయినా ప్రజాస్వామ్యంపై దాడి జరిగే అవకాశం ఉంది" అనే అవగాహన కలిగిస్తుంది. ఈ రోజు మనకు పౌర హక్కులు, మౌలిక స్వేచ్ఛ, విపక్ష హక్కు, ప్రెస్ స్వేచ్ఛ వంటి విలువలు ఎంత ముఖ్యమైనవో గుర్తు చేస్తుంది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అబాసు పలు చేసి దేశ ప్రజలకు నిర్భంధం కలుగ జేసింది. అందువల్లనే దీనిని బ్లాక్ డే గా పరిగనించి ప్రజా స్వామ్యాన్ని పరి రక్షించాలని ప్రజాస్వామ్య వాదులు పరితపిస్తారు! జై భారత్.. జై జై భారత్ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!

## సగం ధరకే బంగారం అమ్ముతామంటూ రాళ్లు-చీరలు ఇచ్చి నిండా మోసగించిన అంతర్ రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేసిన ఆఫ్జల్‌గంజ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తక్కువ ధరకే బంగారంను అమ్ముతామని, తమవద్ద బంగారం ఉందని అమాయకుడిని నమ్మించి, నిండా మోసగించి పరారీ అయిన అంతర్ రాష్ట్ర నిందితుడిని ఆఫ్జల్‌గంజ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి,నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి రూ.40లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ జోన్ డి.సి.పి. బాలస్వామి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కర్ణాటక రాష్ట్రంలోని రాయిచూర్ జిల్లాకు చెందిన జయకుమార్ (50),ఉదయ్ (35),సందీప్ (2)లు కల్సి అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి,అమాయకులను తమవద్ద బంగారు ఉందని, తక్కువ ధరకే అమ్ముతామంటూ చౌటుప్పల్‌లోని భరత్‌నగర్ కాలనీకి చెందిన మునుకుంట్ల నిరంజన్‌కు రెడ్డి అనే వ్యక్తి ఫోన్ చేశారు. అందుకు ఆయన పెద్దగా పట్టించుకోకపోయిన,వారు అతన్ని తరచుగా ఫోన్ చేసేవారని డి.సి.పి. తెలిపారు. అందుకు ఫిర్యాదుదారుడు దిల్‌సుఖ్‌నగర్‌కు రమ్మని వారికి తెలిపారు. చాదర్‌ఘాట్‌కు రూ.65 లక్షల డబ్బును బ్యాగులో తీసుకువచ్చాడు. ఈ ముగ్గురు నిందితులు, ఫిర్యాదుదారుడు అందరుకల్సి చివరికి పుత్లీబౌలి చౌరస్తాకువచ్చి,బ్యాగులోఉన్న డబ్బులను నిందితులకు ఇవ్వగా, ఆ నిందితులు తీసుకువచ్చిన బ్యాగును అందజేసి, వెంటనే నెంబర్ ప్లేట్‌లోని వాహనంమీద పరారయ్యారు. బాధితుడి ఆ బ్యాగును విప్పి చూడగా, అందులో రాళ్లు,చీరలు ఉండడంతో, తాను నిండా మోసపోయానంటూ లబోదిబోమంటు ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. ఈస్ట్ జోన్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కేసును ఓ సవాల్‌గా తీసుకున్న ఆఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను రంగంలోకి దింపి,క్లూస్ టీమ్‌ద్వారా నిందితుల ఆచూకిని సి.సి.టి .వి.ఫుటేజీద్వారా తగిన విచారణ జరిపించి,నిందితుల ఆచూకి తెలుసుకుని, సి.బి.ఎస్.బస్టాండ్‌లో ప్రధాన నిందితుడు ఉన్నట్లు తమ పోలీసులు గుర్తించి, అతన్ని అరెస్టు చేసి, అతనివద్దనుంచి 40లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు, పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులకోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎన్. రవి తెలిపారు. ఈ దాడి కేసును అదనపు డి.సి.పి. జె. నర్సయ్య,సుల్తాన్‌బజార్ ఏ.సి.పి. ఎం. మట్టయ్య,ఇన్‌స్పెక్టర్ ఎన్.రవి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బి. రవి కిరణ్,డి.ఎస్.ఐ. పి. రాంకిషన్, క్రైమ్ పోలీసు సిబ్బంది మహ్మాద్ యాసీన్ షరీఫ్, శ్రీకాంత్ బిడ్లా,జె. జితేందర్, మహ్మాద్ సులేమాన్,జి. శ్రీకాంత్, విశాల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కేసును ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, అంతర్ రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేయడంతో ఎంతో శ్రమించిన వారందరికి నగర పోలీసు కమీషనర్‌ద్వారా తగిన రివార్డును అందజేస్తానని డి.సి.పి. బాలస్వామి పేర్కొన్నారు.

## డయల్ 100 కాల్‌కు స్పందించిన సైఫాబాద్ పోలీసులు-పోయిన బ్యాగును రికవరీ చేసిన పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డయల్-100 కాల్‌కు సైఫాబాద్ పోలీసులు వెంటనే స్పందించి,ఏకంగా పోగొట్టుకున్న బ్యాగును పోలీసులు వెంటనే రికవరీ చేసి,సంబంధిత యాజమానికి అప్పగించినందుకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ సోమవారం తన కార్యాలయానికి సైఫాబాద్‌కు చెందిన పెట్రో కార్-1లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి. పురుషోత్తం కుమార్,,వై.విజయ్‌కుమార్‌కు ప్రత్యేకంగా నగదు బహుమతి అందజేసిసత్కరించి,ప్రొత్సాహక సర్టిఫికేట్‌ను అందజేశారు. లక్డికాపూల్‌లోని బస్టాప్‌వద్ద ఒక బ్యాగు పోయిందని డయల్ 100కు తగిన సమాచారం లభించడంతో, వెంటనే స్థానిక పోలీసులు స్పందించి, తనిఖీ నిర్వహించగా, పొగొట్టుకున్న బ్యాగును ఇద్దరు కానిస్టేబుళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఈ బ్యాగులో 8తులాల బంగారం, 15వేల నగదు,మొబైల్ ఫోన్,ఇతర వస్తువులు ఉన్నాయని,వాటిని ఇద్దరు కానిస్టేబుళ్లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్‌కు తగిన సమాచారం అందించగా, వెంటనే బ్యాగు పోగొట్టుకున్న బ్యాగు యాజమానికి తమ ఇద్దరు కానిస్టేబుళ్లు బ్యాగును అప్పగించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సినిమా థియేటర్లలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'సినిమాథియేటర్లలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'అని కోరుతూ తెలంగాణ సినీ థియేటర్ ఎంప్లాయిస్‌యూనియన్ సీఐటియూ ఆధ్వర్యంలో చిక్కడపల్లి లేబర్‌కమిషనర్ కార్యాలయంలో కార్మికులు ధర్నా నిర్వహించారు.రాష్ట్రంలో అన్ని సినిమా థియేటర్లలో ఇన్‌స్పెక్షన్ చేసి కార్మికులకు అందరికి ఈఎస్ఐ,పీఎఫ్,బోనస్ ఇవ్వాలని కోరారు.ఎనిమిది గంటల పనివిధానాన్ని అమలు చేయలని కోరారు.కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని కోరారు. మొత్తం 11 డిమాండ్లతో ధర్నా నిర్వహించారు.ఈమేరకు ఓ వినతి పత్రాని కమిషినర్‌కు అందించారు. ఎన్.మారన్న(రాష్ట్ర అధ్యక్షులు),కార్యద ర్శి కే.అరుణ్,సి.పుల్లారావు, రామస్వామి,కమలాకర్‌గౌడ్, సుధాకర్, వీరనారాయణ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి కమలానగర్ వాసుల కృతజ్ఞతలు

### శాలువాతో సత్కరించిన కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃవనస్థలిపురం తూర్పు కమలానగర్ కాలనీవాసులు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఒక ప్రైవేట్‌వ్యక్తి అట్టి కాలనీ స్థలం నాదే అని ఆర్.డి.ఓ కార్యాలయం నుంచి స్టేటస్ కో ఆర్డర్ కాపీ తీసుకొని వచ్చిన నేపద్యంలో తాము ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సంప్రదించాని స్పందించిన ఎమ్మెల్యే అట్టి కాలనీ నందు ఎన్నో సంవత్సరాల నుంచి కాలనీవాసులు అక్కడే జీవనం సాగిస్తున్నారని ఆర్డీవోకు తెలియజేయడంతో ఆర్‌డివో స్టేటస్ కో ఎత్తివేయడం జరిగిందని, తమ సమస్యపరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకుంటు సన్మానించుకోవడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. తమ సమస్య కేవలం సుధీర్‌రెడ్డి ద్వారానే పరిష్కారం అయిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారస నాయకులు మిట్టకంటి సత్తిరెడ్డి, కాలనీ వాసులు టి.వి.రావు, సుబ్బారావు, గణేష్, ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కవుల వేదిక 'విశ్వసాహితి'-హైమవతి భీమన్న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃవిశ్వసాహితీ,అఖిల భారతీయ భాషా సాహిత్యసమ్మేళన్-సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచసంగీత దినోత్సవాన్ని అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వేదికపై నిర్వహించారు. లలిత సంగీత కార్యక్రమం,కవిసమ్మేళనం నిర్వహించారు.లలితసంగీత గాయని, భీమన్నసాహితీనిధి వ్యవస్థాపకురాలు హైమవతి భీమన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొత్త కవులకు,సంగీతవేత్తలకు విశ్వసాహితీ ఓ వేదికగా నిలిచిందని, విశ్వసాహితీ వ్యవస్థాపకులు పోతుకూచి సాంబశివరావు గొప్ప దార్శనికుడని,తెలుగు సాహిత్య,సాంస్కృతిక వికాసానికి పోతుకూచి చేసిన సేవలు గొప్పవని ఆమె అన్నారు. అఖిల భారతీయ సాహిత్య సమ్మేళన్ దక్షణభారత ఇన్ ఛార్జ్,ఉపాధ్యక్షులు కడారు సత్యమూర్తి సభకు అధ్యక్షత వహించారు.గోళ్ళమూడి పద్మావతి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.కథక్ నృత్యగురువు అంజిబాబు,కవి తంగిరాల చక్రవర్తి అతిథులుగా పాల్గొన్నారు.పొన్నం రాజయ్యగౌడ్,గజవెల్లి దశరథరామయ్య,సుతారపు వెంకటనారాయణ,ఆకెళ్ళ వెంకటసుబ్బలక్ష్మి,డా. నాగేశ్వరరావు,గుళ్ళపల్లి ఆంజనేయులు,మహేశ్‌దుర్గే,లలితవాణి,కే.రాధాకృష్ణ కవిసమ్మేళనంలో పాల్గొన్నారు.గోళ్ళమూడి పద్మావతి బృందం చే లలితసంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంద్రాణి శిష్యులు ప్రజ్వల్ చారి,ప్రసన్నలక్ష్మి, సాయిరమ్య,శ్రీనిక,వేదశ్రీలలిత గీతాలను ఆలపించారు.

## హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లుగానున్న రౌడీషీటర్లకు సోమవారం ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. కె. విజయ్ శ్రీనివాస్ ప్రత్యేకంగా హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంతోకల్సి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాల్పడితే,వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : వచ్చే నెలలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మూసారాంభగ్ డివిజన్ పరిధిలోని ఆలయాలకు బోనాల పండుగ నిధులను మంజూరు చేయాలని మంగళవారం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ వినతి పత్రం అందజేసిన మూసారాంభగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి.భాగ్యనగర్ జిల్లాలో జూలై 20న జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా డివిజన్లోని ఆలయాలకు విడుదల చేసే చెక్కుల అమౌంట్ పెంచాలని గత ప్రభుత్వం లో కూడా ప్రతి సంవత్సరం పెంచవలసిన నియమాలను పక్కన పెట్టీ , చెక్కు అమౌంట్ ను ఒకే ఒక సారి పెంచారని,ఈసారి అయిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమౌంట్ పెంచవలసిందిగా చూడాలని కమీషనర్ కోరడం జరిగింది.ఎండోమెంట్ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

## బార్బిక్యూ నేషన్ 'కుక్కడ్ కార్నివాల్' ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలో ప్రముఖ బఫే డైనింగ్ చైన్ బార్బిక్యూ నేషన్ 'కుక్కడ్ కార్నివాల్' ను ప్రారంభించింది. ఈ చికెన్ ఫుడ్ ఫెస్టివల్ జూలై 10వ తేదీ వరకు జరగనుంది. ఈ ఫెస్టివల్లో ప్రత్యేకంగా చికెన్ వంటకాలు నోరూరించనున్నాయి. రుచికరమైన బఫే వంటకాలకు బార్బిక్యూ నేషన్ ఎంతో ప్రసిద్ధి చెందినదన్నారు. ఈ ఫెస్టివల్ ద్వారా వినియోగదారులకు విభిన్నమైన వంటకాలతో చికెన్ విందును అందించనున్నామని చెప్పారు. నాన్ వెజ్ ప్రియుల కోసం ఈ మేళా ప్రారంభించామన్నారు. చికెన్ మరగ్ సూప్ తో సహా రుచికరమైన స్టార్టర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. భునా రసీలా కుక్కడ్, చికెన్ కీమా సమోసా, చికెన్ కీమా పావ్, హరే మసాలా తవా చికెన్, స్టఫ్డ్ చికెన్ చీజ్ టిక్కీ, క్రిస్పీ చికెన్ స్ట్రిప్స్, చిల్లీ స్వీట్ చికెన్ విడ్స్ కలవన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజనల్ మేనేజర్ సుమన్ ముఖర్జీ మాట్లాడుతూ మా అతిథులకు వినూత్నమైన అనుభూతిని అందించడమే లక్ష్యమన్నారు. ఈ 'కుక్కడ్ కార్నివాల్' నాన్-వెజ్ ప్రియుల కోసం సృష్టించిన ఒక ప్రత్యేక విందు అన్నారు. ఈ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటైన అంబియెన్స్ మరింత ప్రత్యేకతను అందిస్తుందని తెలిపారు. రెస్టారెంట్లను ఉత్సవ వాతావరణాన్ని తలపించేలా డెకరేట్ చేశామన్నారు. థీమ్ ఆధారంగా డిజైన్ చేసిన అలంకరణ, ప్రత్యేక దుస్తుల్లో స్టాఫ్ ఈ పండుగను మరింత ఆకర్షణీయంగా చేయనున్నాయని చెప్పారు. బార్బిక్యూ నేషన్ రెస్టారెంట్లను సందర్శించి ఈ ప్రత్యేక విందును ఆస్వాదించాలని కోరారు. ఈ సందర్భంగా బార్బిక్యూ నేషన్ హాస్పటాలిటీ లిమిటెడ్ సీఈఓ రాహుల్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా మా అతిథులకు ఒక వినూత్నమైన భోజన అనుభూతిని అందించాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. రుచికరమైన వంటలను భోజన ప్రియులకు అందించాలన్న మా నిబద్ధతకు ఇది తార్కాణమన్నారు.

## బండారు దత్తాత్రేయను కలిసిన మోహన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాజ్ భవన్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మంగళవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో బీజేపీ మౌలాలి డివిజన్ సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ రచించిన "ప్రజల కథే నా ఆత్మకథ" అనే పుస్తకాన్ని తనకి అందించారని మోహన్ యాదవ్ తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మంగళవారం మల్కాజి గిరి సర్కిల్ శానిటేషన్ ఆధ్వర్యంలో గౌతం నగర్ డివిజన్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ముందస్తు పారిశుద్ధ్య కార్యక్ర మాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పారి శుద్ధ్య సిబ్బంది మల్లికార్జున నగర్ నుండి ఈస్ట్ ఐఎన్ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ మాట్లాడుతూ ..వర్షాకాలంలో సంభవించే వ్యాధులను తరి మికొట్టడానికి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటిలోని చెత్త ను స్వచ్ఛ ఆటో రిక్షా కార్మికులకు అందజే యాలని కోరారు. రోడ్లపై చెత్తను పారవేయ వద్దని సూచిస్తూ, పరిసరాల పరిశుభ్రతపై ఆమె స్థానికులకు అవగాహన కల్పించారు.

శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ మాట్లాడు తూ...బహిరంగ ప్రదేశాలలో చెత్తచెదారం వేయరాదని, వేస్తే అట్టి వారికి జరిమానా విధి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు

## అబ్దుల్ రషీద్‌కు శ్రీశ్రీ కళా మండలి సత్కారం...




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అబ్దుల్ రషీద్ కవికి ఆత్మీయ సన్మానం జరిగింది.కాకినాడలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాతీయ ద్వీశత కవి సమ్మేళనం లో పాల్గొన్న ప్రముఖ తెలుగు రచయిత, అనువాదకుడు, కవి, సర్వజన, సాహితీ, సామాజిక, సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ రషీద్ ను సత్కరిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈఓ కత్తి మండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం తదితరులు పాల్గొన్నారు.ఈమేరకు రషీద్ ఓ ప్రకటనలో తెలిపారు.

## మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన కాంగ్రెస్ నేతలు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం తొలిసారిగా గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివాసానికి వచ్చారు. ఆయనకు మైనంపల్లి హన్మంతరావు ఘన స్వాగతం పలికి పూల బొకే, శాలువాతో సన్మానించి శుభాభినందన లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ ను కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షు డు పోతుల వినోద్ యాదవ్, మైనారిటీ నేత షకీల్, సీనియర్ నాయకుడు చందు తదిత రులు మర్యాద పూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఎల్.డి.పాల్ జన్మదిన వేడుకలు



రాంనగర్, మేజర్ న్యూస్: వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఐ.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఎల్.డి.పాల్ జన్మదిన వేడుకలు యూనియన్ కార్యాలయంలో మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు.పలువురు కార్మికులు,ఇరు రాష్ట్రాల ఐ.ఎన్.టి.యు.సి నాయకులు,వి.ఎస్.టి వర్కర్స్ యూనియన్ ఆఫిస్ బేరర్స్ ఆధ్యర్యంలో కెక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి పాల్ కు కెక్ ను తినిపించి, శాలువాలు కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.కార్మికులు, అభిమానులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## జీహెచ్ఎంసీ కార్మికులకు నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాలతో కూడిన "పి.పి" కిట్లను డివిజన్ లోని పారిష్యుద్ధ కార్మికులకు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అందచేసారు. డివిజన్ లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్లి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని కార్మికులకు "పి పి"కిట్లు అందించారు. ప్రతిరోజూ రోడ్ల పై చెత్త చెదారం తొలగిస్తూ శ్రమిస్తూన్న పారిష్యుద్ధ కార్మికులకు పని చేసే సమయంలో ఉపయోగించుకొనే సామాగ్రి,వస్త్రాలు, సబ్బులు, నూనె మరియు పలు వస్తువులతో కూడిన పి పి కీట్లను కార్మికులకు అందజేయడం విషయం అని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ జిహెచ్ఎంసి సోమేష్,రాజ్ కుమార్,శివ కుమార్,ఆనంద్, బీజేపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్ రాజు,పి.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్,సత్తి రెడ్డి,ఆకుల సురేందర్, ప్రకాష్ యాదవ్, శ్రీనివాస్,సురేష్,ఆనంద్ రావు,నర్సింహ,సాయి కుమార్, నీరజ్,ప్రశాంత్,సంధ్యా రాణి,పూర్ణ,సంయుక్త రాణి,సుహాసినిలి పాల్గొన్నారు.

## మిస్టర్ ఇండియా టైటిల్ నెగ్గిన రాకేష్ హర్నే



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మిస్టర్ ఇండియా పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా, ధర్పల్లి గ్రామ వాసి రాకేష్ హర్నె టైటిల్ నెగ్గారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. ఈనెల 18న గోవాలో వివిధ రాష్ట్రాలకు చెందిన పోటీదారులను ఓడించి తాను టైటిల్ నెగ్గానని తెలిపారు. త్వరలో ఇండోనేషియాలో జరిగే మిస్టర్ వరల్డ్ గ్లోబల్ కు సైతం ఎంపికైనట్లు చెప్పారు. ఈ పోటీలకు దాదాపు 103 దేశాల నుంచి పోటీదారులు పాల్గొనే అవకాశం ఉన్నదని అన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సాహంతో ఈ టైటిల్ నెగ్గినట్లు చెప్పారు. సమాజ సేవ చేస్తూ యువతకు ఆదర్శంగా నిలవడమే తన లక్ష్యమని అన్నారు. ప్రస్తుతం తాను రక్షా గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జాతర ఏర్పాట్లు ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ముసారాంబాగ్ పరిధిలో బోనాల జాతర ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పనులను ప్రారంభించారు. ఆలయాల వద్ద ఫ్లోరింగ్ పనులు, ఇతరత్ర మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. శాలివాహననగర్లోని బాంబే కాలనీలో ఆలయ స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించమని చెప్పారు. బోనాల జాతరలోగా ఈ పనులను పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ లోగల తార నగర్ సాయి బాబా దేవాలయం వద్ద రూ.28 కోట్ల 45 లక్షల రూపాయలతో నల్లగండ్ల చెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న %=జజ% బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం నాల విస్తరణ నిర్మాణం పనులను ఎస్ ఎన్ డి పి విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలా విస్తరణ పనులకు స్థానిక వాసులు సహకరించాలని, ఒకప్పుడు వరదలు వస్తే కంటిమీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళనతో ఇబ్బందులకు గురయ్యేవారని కానీ నేడు సమస్య లేకుండా మళ్లీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించిందని ప్రజా అవసరాల దృశ్య ప్రథమ ప్రాధాన్యత విస్తరణ పనులు చేపట్టాలని నాలాల విస్తరణ పనులలో వేగం



పెంచాలని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితర అసోసియేషన్ మెంబర్స్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే సియట్ లే ఔట్

## ఆందోళనలు చేయడంలో అర్థం లేదన్న హైడ్రా



హైదరాబాద్,మేజర్‌న్యూస్:శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి మండలాల సరిహద్దులోని గుట్టల బేగంపేట, అల్లాపూర్ గ్రామాల మధ్య ఉన్న సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలోనే సియెట్(ఎస్ ఐఇటి) లే ఔట్ వస్తోందని హైడ్రా స్పష్టం చేసింది. ఆ లే ఔట్‌కు సంబంధించి గతంలో హెచ్ ఎండీఏ ఇచ్చిన డ్రాఫ్ట్ లే ఔట్‌ను కూడా ఇదే కారణంగా రద్దుచేసిన విషయాన్ని హైడ్రా గుర్తు చేసింది. అలాగే ఇక్కడే గతంలో ఇంటి నిర్మాణానికి అనుమతిచ్చిన జీహెచ్ ఎంసీ కూడా ఆ అనుమతులను రద్దు చేసుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో తమకు న్యాయం చేయాలంటూ సియట్ లే ఔట్ ప్లాట్ల యజమానులు సోమవారం ఆందోళన చేయడంలో అర్థం లేదని స్పష్టంచేసింది. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సున్నం చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. 1975లో సర్వే ఆఫ్ ఇండియా లెక్కలు ఇదే స్పష్టం చేస్తున్నాయి. అలాగే గ్రామ రికార్డుల్లో కూడా ఇదే విషయం స్పష్టమౌతోంది. అయినప్పటికీ హైకోర్టు ఆదేశాలమేరకు ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్ ఎంసీ విభాగాలతో కలిసి హైడ్రా సర్వే కూడా చేయించింది. అన్ని కోణాల్లో పరిశీలించాక.. సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల్లో ఉన్న లెక్కలే తేలాయి. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో, నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను ఉపేక్షించవద్దని.. వెంటనే వాటిని తొలగించాలని కోర్టులు ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తున్న విషయాన్ని హైడ్రా ఈ సందర్భంగా గుర్తు చేస్తోంది. ప్రస్తుతతం ఆ లే ఔట్‌లో ఎలాంటి నిర్మాణాలు జరగలేదు. ఖాళీగా ఉన్న ప్లాట్లకు సంబంధించి అర్హులమని భావిస్తే నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని హైడ్రా సూచించింది. చెరువు పునరుద్ధరణ పనులకు ఆటంకం కలిగించవద్దని హైడ్రా విజ్ఞప్తి చేసింది. ఈ విషయాలను మీడియా దృష్టిలో పెట్టుకోవాలని కోరింది.

# నీటిశుద్ధి కేంద్రాన్ని సందర్శించిన జలమండలి ఈడీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలోని ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను ట్రాన్స్‌మిషన్, క్యూఏటి అధికారులతో కలిసి మంగళవారం జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ సందర్శించారు.ఈ సందర్భంగా క్లోరిన్ ప్లాంట్, ఫిల్టర్ బెడ్ లను పరిశీలించిన ఈడీ లాబ్‌లోని నీటి నాణ్యత పారామీటర్‌లను తనిఖీచేశారు.అలాగే వర్షాకాలం నేపథ్యంలో నీటిశుద్ధి ప్రక్రియలో వినియోగించే రసాయనాలను సకాలంలో కొనుగోలుచేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ట్రాన్స్‌మిషన్ సీజీఎం బ్రిజేష్, క్యూఏటి జీఎం శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచేలా ఉజ్జయిని మహంకాళి బోనాలు

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: చరిత్రలో నిలిచేలా సికింద్రాబాద్ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలను నిర్వహిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.జూలై 13న జరగనున్న లష్కర్ బోనాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలతో కలిసి అమ్మవారిని నీలిమ దర్శించుకున్నారు.అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఉన్న నియోజకవర్గానికి తాను ప్రాతినిధ్యం వహించడం ఆనందంగా ఉందన్నారు.గతేడాది కంటే ఈ ఏడాది అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు.మహిళలు,వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.మహిళలు బోనాలను సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని తెలిపారు.బోనాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించినందుకు నగర ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బోనాల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జవహర్‌నగర్ బీజేపీ కార్యవర్గం ఎన్నిక




జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ తూర్పు శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొమ్మిడి శోభారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బీజేపీ కార్యాలయంలో ఓబిసి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు కావలి మహేందర్‌యాదవ్, ఈస్ట్ అధ్యక్షులు కర్లపుడి జోగారావు, వెస్ట్ అధ్యక్షులు కమల్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఎ లలిత, మధ్యబొయిన రాజు, రఘురాం చారి, తేల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా బొమ్మ యాదగిరి, అనిల్‌కుమార్‌గుప్త, కార్యదర్శులుగా మచ్చ అశోక్, ఎ సదానందం, ఎన్ మహేందర్, ఎం కనకరాజు, కోశాధికారిగా మదన్‌లాల్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులలు మహేశ్వం గౌడ్, వెంకన్న , కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా సాహితీ కిరణం 16వ వార్షికోత్సవం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సాహితీ కిరణం సంస్థ సాహిత్య పత్రిక 16వ వార్షికోత్సవం ర్యాగరాయ గానసభలో ఘనంగా నిర్వహించారు.వీవీ సత్య ప్రసాద్ కు డా. పింగళి జగన్నాధరావు స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు.సిరిగాద నర్సయ్య స్మారక సాహిత్య పురస్కారాన్ని కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్ కు ప్రధానం చేశారు.సిరిగాద బాలమ్మ స్మారక పురస్కారాన్ని కవయిత్రి శిష్టా మాధవికి ప్రధానం చేశారు.గట్టుపల్లి చెంచు రామారావు స్మారక పురస్కారాన్ని కవి రఘు శ్రీ కి ప్రధానం చేశారు.ఈ సాహితీ వేత్తలను ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఐ ఏ ఎస్ కేవీ రమణా చారి బీ సాహితీ కిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి బీ నేటినిజం బైసా దేవదాసు బీ కేతవరపు రాజ్య శ్రీ బీసాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావుబీ వ్యాఖ్యాన కళా ప్రవీణ కవి పెద్దూరి వెంకటదాసు పాల్గొన్నారు

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# విగోవి హృదయనాళ ప్రయోజనాలతో నోవో నోర్డిస్క్ నుండి కొత్తరకమైన మందు



హైదరాబాద్, మేజర్ న్యూస్: దీర్ఘకాలిక వ్యాధి సంరక్షణలో 100 సంవత్సరాలకు పైగా వారసత్వం ఉన్న డెన్మార్క్ ఫార్మాస్యూటికల్ కంపెనీ నోవో నోర్డిస్క్ భారతదేశంలో విగోవి (ఇంజెక్టబుల్ సెమాగ్లుటైడ్ ) ను ప్రారంభించినట్లు ప్రకటించింది. విగోవి- వారానికి ఒకసారి గ్లూకాగాన్ లాంటి పెప్టైడ్ -1 రిసెప్టర్ అగోనిస్ట్ (జిఎల్పి -1 ఆర్ఎ) - దీర్ఘకాలిక బరువు నిర్వహణ మరియు ఈ పరిస్థితితో ఉన్న వ్యక్తులలో ప్రధాన ప్రతికూల హృదయనాళ సంఘటనల (ఎంఎసిఇ) ప్రమాదాన్ని తగ్గించడానికి సూచించిన భారతదేశంలో మొదటి మరియు ఏకైక ఊబకాయ మందు ఇది. కొత్తగా సులభంగా ఉపయోగించే పెన్ పరికరంతో ఇది ఐదు మోతాదు రూపాల్లో లభిస్తుంది. సెమాగ్లుటైడ్ కూడా ఓజెంపిక్ లో క్రియాశీల పదార్థం, ఇది ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలలో తగినంతగా నియంత్రించబడని టైప్ 2 డయాబెటిస్ ఉన్న పెద్దల చికిత్సకు సూచించబడుతుంది, అయితే విగోవి బరువు నిర్వహణకు మరియు స్థాపించబడిన హృదయ సంబంధ వ్యాధులు మరియు ఊబకాయం లేదా అధిక బరువు ఉన్న పెద్దలలో ప్రధాన ప్రతికూల హృదయనాళ సంఘటనల ప్రమాదాన్ని తగ్గించడానికి సూచించబడుతుంది. నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ ష్రోత్రియా మీడియాతో మాట్లాడుతూ, ఊబకాయం అనేది వ్యక్తిగత ఆరోగ్య సమస్య మాత్రమే కాదు- ఇది దీర్ఘకాలిక వ్యాధి మరియు భారతదేశం విస్మరించలేని జాతీయ ప్రబలే వ్యాధి. దీనిని గుర్తించి, ప్రపంచ స్థాయి, అత్యాధునిక పెన్ పరికరం సౌలభ్యంతో పరివర్తనాత్మక మరియు సాక్ష్యం-ఆధారిత చికిత్సా పరిష్కారంగా భారతీయులకు విగోవిని తీసుకువస్తున్నామని పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము. అదనంగా, మొదటి మూడు మోతాదు రూపాలకు ఒకే ధర ప్రయోజనంతో మేము భారతదేశ-ప్రత్యేకమైన ధరను కలిగి ఉన్నాము. దీనితో భారతదేశం యొక్క అధిక బరువు మరియు స్థూలకాయం యొక్క పెరుగుతున్న భారాన్ని పరిష్కరించడానికి మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము.

# ప్రశాంత్ నగర్‌లో.. శానిటేషన్ డ్రైవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షాకాలం ముందస్తు చర్యలలో భాగంగా జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఆధ్వర్యంలో మంగళ వారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. దాదాపు 25 మంది శానిటేషన్ సిబ్బంది పాల్గొని కాలనీలోని అంతర్గత రోడ్లలో చెత్తకుప్పలు, పిచ్చి మొక్క లు, చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు, కాలనీ జనరల్ సెక్రెటరీ నోరి సత్యమూర్తి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు

కాలనీలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిం దని, దీనికి సహకరించిన శానిటరీ సూపర్ వై జర్ శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సచిన్, సత్యనారాయణ, మనోహర్, రామకృష్ణ, రవి శానిటరీ జవాన్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, మలేరియా నివారణ ఇన్ ఛార్జి గురుభూషణ్, స్వామి, వెంకటేష్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు క్యాంపస్ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విద్యార్థుల అసాధారణ విజయాలతో స్ఫూర్తి పొంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యాబోధన కోసం తమ కొత్త క్యాంపస్‌ను ప్రార%శీ%భి%శీ%చింది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండో సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో అసాధారణ స్థాయిలో 93% మంది అగ్రశ్రేణి టెక్ సంస్థలు, ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు పొందారు. రేజర్‌పే, సర్వం ఏఐ, జూమ్‌కార్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు, డీఆర్‌డీఓ లాంటి గౌరవనీయ పరిశోధనా సంస్థల్లో వీరు ఇంటర్న్‌షిప్‌లు సాధించారు. భారతదేశ ప్రముఖ టెక్, స్టార్టప్ కేంద్రమైన ఎలక్ట్రానిక్ సిటీలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సరికొత్త క్యాంపస్‌ను నిర్మించింది. ఉద్యోగాలకు సిద్ధం చేసే ఆచరణాత్మక టెక్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం ఈ క్యాంపస్ ప్రధాన లక్ష్యం. ఈ కొత్త క్యాంపస్‌లో 2,500 మంది విద్యార్థులు చదువుకునే వీలు కల్పించారు. అలాగే, 1,000 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కూడా ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రత్యేక కోర్సులతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విధానాన్ని రూపొందించారు. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత పరిశ్రమ అనుభవంతో జోడించి, విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలతో, బలమైన ప్రొఫైల్‌తో, ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతారు.

న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు అత్యాధునిక అభ్యాస వాతావరణం కల్పిస్తోంది. ఇక్కడ విద్యార్థులకు రోబోటిక్స్ కోసం ప్రత్యేకంగా ఆన్-క్యాంపస్ మేకర్స్ ల్యాబ్ అందుబాటులో ఉంది. అలాగే, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ పరిశోధనా సౌకర్యాలు లభిస్తాయి. ఐసీపీసీ వరల్డ్ ఫైనలిస్ట్ మరియు క్రెడ్ మాజీ టెక్ లీడ్ అయిన అశ్విన్ కె, మేక్‌మైట్రిప్ మాజీ ప్రిన్సిపల్ ఇంజినీర్ సౌమిత్ర మిశ్రా, ఇస్రో మాజీ ఉద్యోగి సిద్ధార్థ్ మాలిక్ లాంటి పరిశ్రమ నిపుణులు రూపొందించిన పాఠ్య పుస్తకాలతో విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ వాతావరణం విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను, ప్రయోగాలు చేసే తత్వాన్ని పెంపొందిస్తుంది. తొలి రోజు నుంచే నిజ ప్రపంచ ఉత్పత్తులను తయారు చేసే దిశగా వారిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల విద్యార్థులు కేవలం సైద్ధాంతిక జ్ఞానాన్ని పొందడమే కాకుండా, ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా నేర్చుకుంటారు. “న్యూటన్ స్కూల్‌లో, మేము టెక్ పరిశ్రమను నేరుగా తరగతి గదిలోకి తీసుకువస్తున్నాం. దీంతో విద్యార్థుల అభ్యాసం మరింత ఆచరణాత్మకంగా, ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా, ఇంకా ప్రభావవంతంగా మారుతుంది” అని లిన్యూటన్ స్కూల్ సహ-వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరిలి తెలిపారు. “ఈ కొత్త క్యాంపస్‌ను విద్యార్థులందరూ కలిసి పనిచేసే వాతావరణంగా రూపొందించాం. ఇక్కడ విద్యార్థులు కేవలం సిద్ధాంతాలు నేర్చుకోవడమే కాదు, నిజమైన సమస్యలను పరిష్కరించే ఉత్పత్తులను తయారు చేస్తారు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేపడతారు. ఉద్యోగాలకు సిద్ధంగా ఉండే గ్రాడ్యుయేట్లను తయారు చేయడమే కాకుండా, భవిష్యత్ టెక్ నాయకులను, పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. వీరు రేపటి డిజిటల్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తారు” అని సిద్ధార్థ్ వివరించారు. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కొత్త క్యాంపస్ కేవలం ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు. అది భవిష్యత్ నిర్మాణకర్తలు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక సమాజం. ఇక్కడ విద్యార్థులకు చైనా, సింగపూర్, సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ ఆవిష్కరణ కేంద్రాలలో నేరుగా పాల్గొనే అవకాశాలు లభిస్తాయి. ప్రాజెక్టులు, హ్యాకథాన్‌లు, పరిశ్రమ సవాళ్ల ద్వారా ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. అంతేకాకుండా, అంకితమైన స్టార్టప్ ఇంక్యుబేషన్ సౌకర్యం ఉంటుంది. ఈ క్యాంపస్ సాధారణ కళాశాల కంటే ఎంతో ఉన్నతమైనది. ఇది రేపటి డిజిటల్ ప్రపంచాన్ని తీర్చిదిద్దే యువతను ప్రోత్సహించే ఒక ప్రదేశం.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 24):ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం కొత్తగూడ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాంచాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలోసామ ప్రకాష్‌రెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షత్‌రెడ్డిలు జిల్లాల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయలలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కొత్తగూడ గ్రామంతో పాటు, మండల కేంద్రంలో దినాదినాభివృద్ధి చెందుతుతున్న నూతన కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందించినట్లు ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ...సాధ్యమైనంత వరకు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. మండల కేంద్రానికి కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ముందస్తుగా గుర్తించాల్సిన అవసరం పెరుగుతునందున మూత్రాశయ క్యాన్సర్‌పై డాక్టర్ అవగాహన కల్పన

**డాక్టర్ ఎం. వంశీ కృష్ణ, డైరెక్టర్ మరియు హెడ్, మెడికల్ ఆంకాలజీ అండ్ హెమటాలజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఏఐజీ హాస్పిటల్స్**

హైదరాబాద్, మేజర్ న్యూస్, 2025:భారతదేశంలో మూత్రాశయ క్యాన్సర్ సంభవం క్రమంగా పెరుగుతోంది, హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం. వంశీ కృష్ణ, దేశంలో పెరుగుతున్న కేసుల దృష్ట్యా, ఈ అరుదైన క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి చొరవ తీసుకున్నారు. భారతదేశంలో, మూత్రాశయ క్యాన్సర్ సాపేక్షంగా అరుదైన ప్రాణాంతకతగా పరిగణించబడుతుంది, ఇది దేశంలో 17వ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ర్యాంక్ పొందింది. ఈ రకమైన క్యాన్సర్ తరచుగా నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుంది, ప్రారంభంలో హానిచేయనిదిగా అనిపించే లక్షణాలతో, మరియు ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం మెరుగైన చికిత్సకు సహాయపడుతుంది. ఏటా, మూత్రాశయ క్యాన్సర్ భారతదేశంలో దాదాపు 11,000 మరణాలకు దారితీస్తుంది. 2040 నాటికి, భారతదేశంలో కొత్త మూత్రాశయ క్యాన్సర్ కేసుల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుందని అంచనా వేయబడింది, ప్రస్తుత ట్రెండ్‌లు కొనసాగితే సంవత్సరానికి సుమారు 33,996 కేసులు చేరుకుంటాయి. డాక్టర్ ఎం. వంశీ కృష్ణ, డైరెక్టర్ మరియు హెడ్, మెడికల్ ఆంకాలజీ అండ్ హెమటాలజీ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ఏఐజీ హాస్పిటల్స్, హైదరాబాద్”మూత్రంలో రక్తం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి, తరచుగా మూత్ర విసర్జన, మూత్ర విసర్జనలో ఇబ్బంది, పునరావృతమయ్యే మూత్రాశయ ఇన్ఫెక్షన్లు వంటి కనిపించే లక్షణాల ద్వారా కనిపించే ముందు మూత్రాశయ క్యాన్సర్ తరచుగా అలారం ఇస్తుంది. ధూమపానం చేయని వారి కంటే ధూమపానం చేసేవారికి మూత్రాశయ క్యాన్సర్ వచ్చే అవకాశం కనీసం 3 రెట్లు ఎక్కువ. కార్యాలయంలో రసాయనాలకు గురికావడం, వృద్ధాప్యం, జన్యుశాస్త్రం, దీర్ఘకాలిక మూత్రాశయ ఇన్ఫెక్షన్ మరియు తాగునీటిలో ఆర్సెనిక్ ఉండటం వంటి ఇతర అంశాలు కూడా మూత్రాశయ క్యాన్సర్ అభివృద్ధికి దోహదం చేస్తాయి” అని చెప్పారు. మూత్రాశయ క్యాన్సర్ అవగాహన పెంచడం అనేది ముందస్తు గుర్తింపు మరియు విజయవంతమైన చికిత్స కోసం చాలా ముఖ్యం. అధిక ప్రమాదం ఉన్న రోగులకు, క్రమం తప్పకుండా తనిఖీలు తప్పనిసరి. కారణాలు, లక్షణాలు, చికిత్సా వ్యూహాలు మరియు నివారణ చర్యలపై సమగ్ర అవగాహన మూత్రాశయ క్యాన్సర్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఒకరిని సిద్ధం చేస్తుంది. ముందస్తు గుర్తింపు మెరుగైన మనుగడ ఫలితాలకు దారితీస్తుంది.” అవగాహన మరియు తగిన చికిత్సా ప్రణాళికలతో సకాలంలో రోగ నిర్ధారణ మూత్రాశయ క్యాన్సర్‌ను మరింత నిర్వహించదగినదిగా చేస్తుంది. ఈ లక్షణాలలో ఏవైనా ఎదురైతే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చౌదరి గూడెం లో ఘనంగా రైతు బరోసా సంబురాలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:24): మండల కేంద్రము లోని రైతువేదిక లో మంగళవారం నాడు ఘనంగా రైతు బరోసా సంబురాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. సి ఎం. రేవంత్ రెడ్డి గారితో ముఖాముఖి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు లు వీక్షిం చారు. అనంతరం రాజు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా కేవలం 9. రోజుల్లోనే రాష్ట్ర రైతులందరికీ రైతుబరోస నిధులు వేశారని ఆయన అన్నారు. ప్రతి రైతు ఆకౌంట్లలోకి జమా చేసిన ఘనత రేవంత్ రెడ్డి కి దక్కిందని రాజు అన్నారు. ప్రజా ప్రభు త్వం రైతు నేస్తం కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్. హనుమంత్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. మా సుల సత్యయ్యా. ఎల్లేశ్వర. ఇజిలిష్. ఏ. బాలయ్య. మహిళలు. రైతులు పాల్గొన్నారు.

# దోపిడి కేసును ఛేదించిన పోలీసులు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సినిమా స్టోరీని తలపించిన 72లక్షల బారీ దోపిడి కేసును నార్త్ జోన్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా చెందించారు. 18మంది నిందితులను అరెస్ట్ చేసి వారినుండి 43లక్షల నగదు, 59గ్రాముల బంగారం, 23సెల్ ఫోన్లు, 2కార్లు, 4ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ తెలిపారు. ఈ కేసును చేధించడానికి వారం రోజులు పట్టింది కాని ట్విస్ట్ ల మీద ట్విస్టుల చోటు చేసుకున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఒక ముఠా దోచుకుంటే, ఈ ముఠాతో సంబంధం లేని మరొక్క ముఠా జల్సాలు చేసిందని చెప్పారు. రాధేశ్యం అనే వ్యక్తి మరికొంతమంది వ్యక్తులతో కలసి సులభంగా డబ్బులు సంపాదించాలని ఒక ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో బాగంగా మార్కెట్ పీఎస్ పరిధిలోని వ్యాపారి హరిరామ్ వద్దకు వెల్లి కిలో బంగారం ఉన్నది మార్కెట్ రేట్ కంటే 5శాతం తక్కువకు వస్తుందని చెప్పాడు. తక్కువ ధరకు బంగారం వస్తుండడంతో ఆశ పడ్డ హరిరాము 72లక్షల నగదు సిద్ధం చేసుకొని రాధేశ్యం కు సమాచారమిచ్చాడు, మరో వ్యక్తితో కలసి వచ్చిన రాధేశ్యామ్ డబ్బులు ఉన్నాయనే విషయం రూఢి చేసుకొని ముఠా సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వీరు అక్కడ ఉన్న సమయంలోనే మరో నలుగురు వ్యక్తులు వచ్చి తాము ఎస్ఓటీ పోలీసులమని చెప్పి బెదిరించి 72లక్షల నగదు ఎత్తుకొని పారిపోయారు. బాధితుడు హరిరామ్ ఇచ్చిన పిర్యాదు మేరకు మార్కెట్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలసి బహుళ దళాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు. ఐతే మధ్యవర్తిగా ఉన్న రాధేశ్యామ్ పైన అనుమానం రావడంతో అదుపులోకి తీసుకొని విచారించినట్లు చెప్పారు. చంద్రశేఖర్ వర్మ సోదరులు ఎనిమిదవ బెటాలియన్ చెందిన కేశవ్ మొత్తం 15మంది కలసి ఈ దోపిడీకి పాల్పడినట్లు తేలిందన్నారు. చోరీ చేసిన 72లక్షల నగదుతో ద్విచక్ర వాహనంపై పారి పోతుండగా ఆ వాహనం కోసం వెతుకుతున్న బైక్ సీజింగ్ టీమ్ జెబియస్ నుండి వెంబడించి తిరుమల గిరివద్ద పట్టుకున్నారు. రోషన్ సీజింగ్ బృందం బైక్ ను స్వాదీనం చేసుకొని చెక్ చేస్తుండగా అందులో మత్తు పదార్థం కనిపించడంతో బ్యాగ్ ను కూడా చూపించమనడంతో అందులో డబ్బులు కనిపించడంతో వారికి దుర్బుద్ధి కలగడంతో ఆ డబ్బులు లాక్కొని పారిపోయారు. జవహర్ నగర్ కు వెళ్ళి పోయి పంచుకోవడమే కాకుండా అప్పులు, కట్టుకోవడం, బంధువులకు ఇవ్వడం చేశారు. ఐతే అందులో పెద్ద భాగం రోషన్ తీసుకోవడమే కాకుండా తన స్నేహితులతో కలసి అద్దెకు కారు తీసుకొని గోవాకు వెళ్లి జల్సాలు చేశాడు. సీసీ ఫుటేజీలు, ఫోన్ సిగ్నల్స్, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎట్టకేలకు వీరిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. తక్కువ ధరకు వస్తున్నాయని ఆశ పడితే అసలుకే మోసం వస్తుందని, అదే విధంగా ఉచితంగా డబ్బులు వచ్చాయి కదా అని జల్సాలు చేసిన జైలు పాలు కావడం ఖాయమని డీసీపీ హెచ్చరించారు. ఈ కేసులో పట్టుబడిన వారంతా యువకులే కావడం శోచనీయమని అన్నారు. ఐతే పథకం వేసి దోపిడి చేసిన గ్యాంగ్ కు ఒక్క రూపాయి కూడా దక్కక పోగా సీజింగ్ కోసం వచ్చిన గ్యాంగ్ దోపిడి నగదుతో జల్సాలు చేయడమే విశేషంగా చెప్పుకోవాలి. దోపిడి చేసిన వారు, దోపిడి సొమ్ముతో జల్సాలు చేసిన వారు మొత్తం 18మంది కటకటాలపాలు కాగా పరారీలో ఉన్న మరో 10మందిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్, పహల్‌గాం దాడి, విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా... 5కే రన్‌లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్

మాదాపూర్,మేజర్ న్యూస్ : మౌనంగా పరిగెత్తడం, సంఘీభావంగా గుర్తుచేసుకోవడం, ప్రతి అడుగు ధైర్యవంతులకు నివాళి అని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తన 50వ పుట్టినరోజు సందర్భంగా ఆపరేషన్ సిందూర్, పహల్‌గాం దాడి, విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా మృతుల కుటుంబాలకి ఆయన సంఘీభావం తెలిపారు. బొటానికల్ గార్డెన్ లో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి విషాద సంఘటనల నేపథ్యంలో ఈ సంవత్సరం తన పుట్టినరోజును సాదాసీదాగా జరుపుకుంటున్నానని అన్నారు. ఇది ఉత్సవంగా కాదు మౌనాన్వితమైన ఆవిష్కరణగా, ఇటీవల జరిగిన విషాద సంఘటనల్లో ప్రభావితులైన వారికి గౌరవంగా, ఆపరేషన్ సిందూర్, పహల్‌గాం దాడి, విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థంగా పరుగెత్తడం గొప్పగా ఉందని అన్నారు. ప్రజలు 5%ఖ% పరుగు లేదా నడకలో పాల్గొనడం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం, ప్రజలకు సహాయం చేయడం ద్వారా ప్రజలు తన కోసం చేసే గొప్ప మద్దతు అవుతుందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# నోయిడా నగరంలో మలబార్ 400వ షోరూమ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంగారాన్ని అమ్మే మలబార్ గోల్డ్ నోయిడా పట్టణంలో తన 400వ షోరూమ్ ప్రారంభం సందర్భంగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని పొందిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నోయిడా పట్టణం, సెక్టార్ 18లో 400వ షోరూమును ఘనంగా చైర్మన్ ఎంపీ అహ్మద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ.ఆషర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పి.వీరనక్కుట్టి,సీఈఓ సలీష్ మాథ్యూ,రిటైల్ ఆపరేషన్స్ హెడ్ పి.కె. సిరాజ్,(రెస్ట్ ఆఫ్ ఇండియా),రీజినల్ హెడ్ ఎన్.కె.జిషాద్, మేనేజ్మెంట్ బృందంలోని ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ప్రపంచంలోనే అతి పెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్,తమ 400వ షోరూం ప్రారంభోత్సవంతో,అంతర్జాతీయ స్థాయిలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుందనీ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ,చైర్మన్ అహ్మద్ మాట్లాడారు... "ప్రపంచ వ్యాప్తంగా నంబర్ 1 గ్లోబల్ జ్యువెలరీ రిటైలర్గా పేరుగాంచాలనే మా ప్రయాణంలో నిరంతరం విస్తరిస్తున్న మా అడుగుజాడలను సూచిస్తు, మా లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన మా కస్టమర్లు,నిర్వహణ బృందం సభ్యులు, వాటాదారులు ఇతర స్టేక్ హోల్డర్స్ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లూ ప్రకటించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 కొత్త షోరూమ్లతో పాటు తయారీ యూనిట్లను స్థాపించడం వాటి కొనసాగింపుతో సుమారు 78 వేల కోట్ల రూపాయల టర్నోవర్ను సాధించడం లక్ష్యంగా చేసుకొని, వృద్ధిని పెంచడానికి 5వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టడం లక్ష్యంగా ఒక సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నాము." అన్నారు."ప్రతి కొనుగోలుతో, మా కస్టమర్ల పట్ల వారి ప్రయోజనాల పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తూ,వారి ప్రయోజనాల పరిరక్షణను నిర్ధారిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,నైతిక పద్ధతులు పాటిస్తూ, ఆభరణాల షాపింగ్ అనుభూతిని పునర్ నిర్వచించటానికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామనీ మా విస్తరణతో అదనంగా 3,500 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, పెద్ద ఆభరణాల తయారీ రంగానికి మద్దతు ఇవ్వడం జరిగిందని మలబార్ గ్రూప్ వైస్-చైర్మన్ అబ్దుల్ సలాం కెపి వ్యాఖ్యానించారు.

## జగదీశ్వర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాచమళ్ల కృష్ణ గౌడ్



హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ని గాంధీ భవన్ వద్ద మియాపూర్‌కు చెందిన నాయకుడు రాచమళ్ల కృష్ణ గౌడ్ కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, నరేందర్ గౌడ్, మూర్తి, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, పాపిరెడ్డి, మానేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్ , కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో సహా తల్లి అదృశ్యం



చందానగర్,మేజర్ న్యూస్ : ఉద్యోగానికని వెళ్లిన ఓ తల్లి ఇద్దరు పిల్లలతో సహా అదృశ్యం అయిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. చందానగర్‌లోని ఆదర్శనగర్‌లో నివాసం ఉంటున్న ముల్క ప్రశాంత్ స్థానికంగా ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి భార్య రాణిత (32), కుమార్తె జ్యోతిక (10), కుమారుడు సుందర్ (8) ఉన్నారు. రాణిత స్థానికంగా ఉన్న ఓ సూపర్ మార్కెట్‌లో క్యాషియర్‌గా పనిచేస్తోంది. కాగా జూన్ 23వ తేదీన మధ్యాహ్నం 12.50 గంటల సమయంలో రాణిత తాను ఉద్యోగానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం ఆమె పనిచేస్తున్న చోట భర్త ప్రశాంత్ వాకబు చేయగా ఆమె అక్కడికి రాలేదని చెప్పారు. కాగా రాణిత స్థానికంగా ఉన్న కేఎస్సార్ మోడల్ స్కూల్‌కు వెళ్లి అందులో చదువుతున్న తన కుమార్తె, కుమారున్ని తీసుకుని వెళ్లిపోయిందని ప్రశాంత్‌కు సమాచారం అందింది. దీంతో వారి ఆచూకీ కోసం అతను తెలిసిన వారు, చుట్టు పక్కల, స్నేహితులు, బంధువుల వద్ద విచారించాడు. అయినా ఫలితం లేదు. దీంతో అతను చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రాణిత ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు లైట్ బ్లూ కలర్ ఆఫ్ షర్ట్, నేవీ బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉందని, ఆమె 4.5 అడుగుల ఎత్తు ఉంటుందని, తెలుగు మాట్లాడుతుందని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే తమను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ మంగళవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ ప్రశాంతి ,చందానగర్ సర్కిల్ డీసీ మోహన్ రెడ్డి, కూకట్పల్లి సర్కిల్ డీసీ గంగాధర్ , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు అందరూ డివిజన్ లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా వర్షాకాలం కనుక డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు, సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏమైనా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.

# అంజలికి ఘన నివాళులు

- పిల్లల్లో సామాజిక స్పృహ కొరవడంతోనే హద్దులు దాటుతున్నారు, హత్యలు చేస్తున్నారు
- వీరనారి చాకలి ఐలమ్మ ముని మనవరాలు హత్య బాధాకరం
- కని పెంచిన కుమార్తె హత్య చేయించడం దురదృష్టకరం
- తెలిసి తెలియని వయసులో ప్రేమలో పడి కన్నతల్లిని కడతేర్చడం అమానవీయ చర్య
- చదువుల్లో సామాజిక స్పృహను పెంపొందించేందుకు మేధావులు పూనుకోవాలి
- మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: పిల్లల్లో సామాజిక స్పృహ కొరవడడం వల్లే హద్దులు దాటుతున్నారు, హత్యలు చేస్తున్నారని విద్యా వేత్త, మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. నిజం నిరంకుశ పాలనపై సమర శంఖం మ్రోగించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ముని మనవరాలను ఆమె కుమార్తె ప్రియుడి మోజులో తల్లిని దారుణ హత్యకు ఒడిగట్టడం దురదృష్టకరమన్నారు. సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ముని మనవరాలు అంజలి మరణం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆమెకు మనస్ఫూర్తిగా శ్రద్ధాంజలి ఘటించారు. అంజలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునికి ప్రార్థించారు. ప్రస్తుత సమాజంలో చిరు ప్రయాణం నుండి పిల్లల్లో సామాజిక స్పృహ పెంచకపోవడం వల్ల కన్న కూతురే ప్రేమ మోజులో తల్లిని హత్య చేయడం లాంటి ఘటన బాధాకరమన్నారు. తెలిసి తెలియని వయసులో ప్రేమలో పడి ప్రేమను తిరస్కరించినందుకు తల్లిని కడ చేర్చడం మానవ విలువలను మంట కలుపుకుందన్నారు. సమాజంలోని మేధావులు, మీడియా ఇలాంటి ఘటనలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన సమాజం సమాజం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేపట్టాలి

### శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షా నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాడ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవార సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవస్థానంనందు ఆషాడ మాస జాతర బోనాల ఉత్సవాలు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధ్యక్షతన చేపట్టగా, స్థానిక ఏమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకట్రావు, నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,ఆలయ కమిటీ సభ్యులతోకల్సి ఆయన పాల్గొని జాతరకు చేపట్టవల్సిన ఏర్పాట్ల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాడ జాతర బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని,అందుకు తగ్గట్టుగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కల్సి పని చేసి బోనాల ఉత్సవాల జాతరను విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఉజ్జయిని మహంకాళి దేవస్థానం సికింద్రాబాద్‌నందు జూలై,13న అమ్మవారికి బోనాల సమర్పణ,జూలై,14వ తేదిన రంగం (భవిష్యవాణి), అమ్మవారిని అంబారిపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని,రెండు రోజుల్లో భక్తులు,ప్రజలు లక్షల్లో తరలివస్తారని,ఆదిశగా తగిన ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఆయన ఆదేశించారు. జూలై,13వ తేదిన దేవాలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలని దేవాలయ,పోలీస్ అధికారులను ఆదేశించారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకునిఅధికారులందరూ సేవాభావంతో,బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. రెవెన్యూ,దేవాదాయ,పోలీస్,బల్దియా అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని,ముఖ్యంగా జూలై,14వ తేదిన అమ్మవారిని అంబారిమీద ఊరేగింపు కార్యక్రమంకు భారీ ఏత్తున భక్తులు తరలివస్తున్నందున,ఏలాంటి తొక్కిసలాటలకు తావు లేకుండా పోలీసులు అధికారులు పకడ్బందిగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ బోనాల ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ఇప్పటికే నిధులుకూడా మంజూరు చేసిందని,గోల్కొండ బోనాలు,బల్కంపేట ఏల్లమ్మ అమ్మవారి బోనాలు,శ్రీఉజ్జయిని మహంకాళి బోనాలు,లాల్‌దర్వాజాలోని సింహవాహినీ మహంకాళి అమ్మవారి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి తెలిపారు. బోనాలు నిర్వహించే దేవాలయాల్లో ఏక్కడకూడా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, రాష్ట్రంతోపాటు దేశంలోని పలు రాష్ట్రాలనుంచకూడ తెలంగాణ బోనాల ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు తరలివస్తారని,నిరంతరం విద్యుత్,త్రాగునీరు,వాహనాల పార్కింగ్,వాహనాల దారిమళ్ళింపు,ట్రాఫిక్ నియంత్రణ,బారికేట్లను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. స్థానిక ఏమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్ ప్రసంగిస్తూ ఉజ్జయిని మహంకాళి బోనాలు ఉంటేనే తెలంగాణకు ఒక ప్రత్యేకతను సంతరించుకుందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి బోనాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా విద్యుత్,ఆర్.అండ్ బి.,దేవాదాయ,రెవెన్యూ, బల్దియా,హెచ్.ఎం.డి.ఏ.,పోలీస్,,అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,జలమండలి అధికారులతో బోనాల జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి మంత్రి సమీక్షించారు. ప్రారంభంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా దేవాదాయ శాఖ కమీషనర్,జిల్లా కలెక్టర్‌తోకల్సి అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎస్. కామేశ్వర్, అదనపు సి.పి. విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ కమీషనర్ రామకృష్ణారావు, ఆలయ ఈ.ఓ. మనోహర్‌రెడ్డి, జోనల్ కమీషనర్ రవి కిరణ్,విద్యుత్ ఎస్.ఈ. చక్రపాణి,ఆర్.అండ్ బి. ఈ.ఈ. బి. మనోహర్, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి,,బల్దియా,హెచ్.ఎం.డి.ఏ. తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొంది – ఇప్పుడు విమర్శలా

### సబితాఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం : బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్24): మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొంది ఇప్పుడు విమర్శలా అని బీఆర్ఎస్ నాయకులు మర్యాద రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రాజునాయక్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నుండిదాదాపుగా 200 కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరికను జీర్ణించుకోలేక మా పై ,సబితాఇంద్రారెడ్డిపై కొంత మంది కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నరని అన్నారు. కెఎల్‌ఆర్ వైఖరి, కాంగ్రెస్ పార్టీతో నియోజక వర్గ అభివృద్ధి కుంటుపడుతుదని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పంచాయితీ సిబ్బందికి జీతాలు ఇవ్వడంలేదు ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసి రైతుబంధు పేరుమాచ్చి రైతు భరోసా 15 వేల రూపాయాలు ఇస్తామని చెప్పి మహేశ్వరం మండలంలో ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు రైతు భరోసా అందించలేదని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మాసత్తా చాటుతామని అన్నారు.మన్సాన్ పల్లి సర్పంచ్ ,ఎంపిటిసిలతో పాటు ఎంపీపీ జడ్పీటీసీలను కైవసం చేసుకుంటామని తెలిపారు. గతలో బిఆర్ఎస్ పార్టీ నుండే ఎంపీటీసీ సర్పంచ్, జడ్పీటీసీ ఎంపీపీని కైవసం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సామ జాన్‌రెడ్డి, అంజనేయులు గౌడ్,శ్రీనివాస్‌చారీ,అశోక్‌గౌడ్,బాలరాజ్‌గౌడ్,వెంకటేష్‌గౌడ్,కుమార్ యాదవ్,దయానంద్‌గౌడ్,కుమార్ గౌడ్,మహేష్,మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుండి జీహెచ్ఎంసీలో క్రీడా పోటీలు

### అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు వెల్లడి



హైదరాబాద్, మేజర్ ( న్యూస్ సిటీ): జిహెచ్ఎంసి బీట్ జర్నలిస్టులు, కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ విభాగం అడిషనల్ కమీషనర్ యాదగిరి రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ లు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ముగింపు సందర్భంగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు. **ఆటల వివరాలు**: చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్‌లో ఉదయం 08:00 గంటలకు మేయర్, డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రారంభోత్సవం చేస్తారు. కబడ్డీ, వాలీబాల్ ఆటలు ఉదయం 08:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు అల్పాహారం, ఉదయం 10 గంటలకు నాగోల్ లోని ఫతుల్లగూడలోని డి.ఆర్.ఎఫ్ శిక్షణా కేంద్రంలో క్రికెట్ ప్రారంభమవుతుంది. ఉదయం 10 గంటలకు ఉప్పల్ ప్లే గ్రౌండ్‌లో షటిల్ బ్యాడ్మింటన్ ప్రారంభమవుతుంది. ఉదయం 11 గంటలకు చెస్, క్యారమ్స్, టెన్నీకాయిట్ ఆటలు విక్టరీ ప్లే గ్రౌండ్ లో ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం ఒంటిగంట నుండి 2 గంటల వరకు భోజనం. మధ్యాహ్నం 2 గంటల నుండి విక్టరీ ప్లే గ్రౌండ్ లో అథ్లెటిక్స్ పరుగు పందెం, మధ్యాహ్నం 3 గంటలకు విక్టరీ ప్లే గ్రౌండ్ లో మ్యూజికల్ ఛైర్, లెమన్ స్పూన్ ఆటలు ఉంటాయని, సంబంధిత మైదానాల్లో అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందించబడతాయిని అడిషనల్ కమీషనర్ యాదగిరి రావు తెలిపారు.

## పాపిరెడ్డిగూడలో లైబ్రేరీ స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 24): కేశంపేట మండల పాపిరెడ్డిగూడలో నూతనంగా నిర్మిస్తున్న లైబ్రేరీ భవనం స్లాబ్ నిర్మాణ పనులను మంగళవారం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ సహకారంతో లైబ్రేరీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ శివయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, నాయకులు శ్రావణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శంకరయ్య, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్కూలు పిల్లలకు నోటుబుక్స్ పంపిణీ చేసిన వీరచారి



శంషాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24) : శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు కే వీర చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల 1 తరగతి నుండి 5 తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఎం.కృష్ణ , స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ సార్, దేవేందర్ , పి మహేష్ గౌడ్. ఇక్బాల్ , కె. శ్రీకాంత్ యాదవ్, ఎం. శ్రీను , బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.